ప్రజాశక్తి

Vol. 1, no. 204

(Jun. 30, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 204

(Jun. 30, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No. 4486

16 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 30-6-46 ఆదివారం [సంచిక 204

ఈ సంచికలో

రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలు వాయిదాపడవు

జిన్నాకు వైస్రాయి సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 28

బ్రిటిష్ రాయబారవర్గ సభ్యులు ఈరోజు జిన్నాను సర్దార్ పటేలును చూశారు. మహాత్మా గాంధీని గురువారం రాత్రి చూశారు. అందరికీ సెలవు పుచ్చుకున్నారు.

జిన్నా ఈరోజు వైస్రాయికి ఒకజాబు రాశారు. తాత్కాలిక ప్రభుత్వంగూర్చి బ్రిటిష్ మంత్రులు వైస్రాయి కలిసి చేసిన ప్రకటనలో చెప్పినట్లుగా వెంటనే కాంగ్రెస్ వచ్చినా రాకున్నా తాత్కాలిక ప్రభుత్వాన్ని నిర్మించి తీరాలని జిన్నా ఆ జాబులో సూచించినట్లు తెలుస్తున్నది.

అంతేకాక, తాత్కాలిక ప్రభుత్వంగూర్చిన ప్రణాళికా, రాజ్యాంగ నిర్మాణ సభనుగూర్చిన ప్రణాళికా రెండూ ఒకేస్కీముకు చెందినవి. కాబట్టి తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణం వదిలి వేసి, రాజ్యాంగ నిర్మాణసభకు ఎన్నికలు మాత్రం జరపడం సరికాదని కూడ జిన్నా అందులో తెలియజేశాడు. రాజ్యాంగసభ ఎన్నికలను వాయిదావేయవలసిందని కూడ జిన్నా కోరాడట.

నిన్నటి జిన్నా ప్రకటనపై వైస్రాయి జిన్నాకిలా ఒకజాబు వ్రాశారు.

వైస్రాయిభవనం
జూన్, 28

డియర్ మిస్టర్ జిన్నా,

నిన్నటి మీ ప్రకటనలోని కొన్ని అంశాలకు సమాధానమివ్వకపోవడం పొరపాటని నేనూ, బ్రిటిష్‌మంత్రులూ భావించాము.

మీ వర్కింగుకమిటీ తాత్కాలిక ప్రతిపాదనలను అంగీకరించేముందు మీతో మేము సంప్రతించాము. కాంగ్రెసు రాజ్యాంగసభలో పాల్గొంటానన్నదని, తాత్కాలికప్రభుత్వంలో చేరనని చెప్పినదని మీకు తెలిపాము. ఇందువల్ల చేరడానికి ఇష్టమున్నవారితోనే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచడానికి వైస్రాయి ప్రారంభిస్తాడని మా జూన్ 16 ప్రకటనలో ఉన్న మాత్రాన్ని గూర్చి కూడ మాట్లాడాము.

కాంగ్రెసూ, లీగూ రెండూ మే 16 బ్రిటిష్ ప్రకటనను అంగీకరించాయి గనక, కాంగ్రెస్ లీగుల రెంటితో తాత్కాలిక ప్రభుత్వం ఎంతత్వరలో వీలయితే అంత త్వరలో ఏర్పరచడం మా ఉద్దేశమని కూడ మీకు తెలిపాము. ఇప్పటిలో జరిగిన దీర్ఘకాల సంప్రతింపులమూలంగా మన కందరికి వేరే చూసుకోవలసిన పనులున్నందువల్లను, తిరిగి సంప్రతింపులకు కొంత వ్యవధి కావాలని భావించాము. మా ప్రకటనలోని 8 పేరాకు (ఎవరు రాకున్నా తాత్కాలిక ప్రభుత్వం నిర్మిస్తామన్న పేరా అది సం.) మీరేమి వ్యాఖ్యానం చేసినా మేము అనుసరించనున్న కార్యక్రమం గూర్చి మీ వర్కింగు కమిటీ సందేహపడక్కర్లేదు.

ఈరోజు సాయంత్రంచెప్పిన సంగతులను వ్రాతలో మీకు పంపాను.

మీ ప్రకటనలో నా వాగ్దానాలను ఉదహరించారు. అవి అప్పుడు స్థాపించాలనుకున్న తాత్కాలిక ప్రభుత్వానికి మాత్రమే చెందినవి. రెండు పార్టీలు ఒప్పుకొని ఉంటే ఆ ప్రభుత్వం ఏర్పడి ఉండేది.

అపార్థాలకు కారణం ఏర్పడ కూడదని ఈ జాబును ప్రకటిస్తున్నాము. ఆ జాబులోని సారాంశం పత్రికలలో అప్పుడే ప్రకటితమైనది.

బుద్ధి "వేవెల్"

ఈరోజు జిన్నా వ్రాసినజాబుకు వైస్రాయి ఈ క్రింది సమాధానం జిన్నాకు పంపాడు.

"మీరు జూన్ 28 రాసిన జాబును బ్రిటిష్ మంత్రులకు చూపాను.

మేము మాట తప్పామన్న మీ సూచనను అంగీకరించలేము.

రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలకు అప్పుడే ఏర్పాట్లు జరిగాయి. గనక వాటిని వాయిదా వెయ్యలేము."

జూన్ 19 వ తేదీ వైస్రాయికి జిన్నా వ్రాసిన జాబులో మరికొన్ని అంశాలు

"1. లీగు నాయకుని సంప్రదించకుండా నే వైస్రాయి తన కార్యనిర్వాహక సభను గురించి లీగునభ్యులను పేర్కొనడం నిరసిస్తున్నాం.

తాత్కాలిక ప్రభుత్వానికి వైస్రాయి చేసిన సూచనలో ప్రధానపార్టీలయిన కాంగ్రెసు లీగులమధ్య సమాన ప్రాతినిధ్యం తీసివేశారు. సవర్ణ హిందువులకు సమానసంఖ్య ఇచ్చి జగజీవన రామును కాంగ్రెసుకు ఎక్కువ ప్రాతినిధ్య మివ్వడానికి తీసుకున్నారు.

3. ఈ మార్పువల్ల తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లిముల దామాషా తగ్గిపోయింది. కాంగ్రెసుతో పోల్చుకున్నా మా ప్రాతినిధ్యం తగ్గిపోయింది.

4. కాంగ్రెసు ఇకముందు పేచీపెట్టడానికి వీలులేకుండా ఇప్పుడే ఎవరెవరికి ఏమే కాం లిస్తారో తేల్చాలి."

రాజ్యాంగ నిర్మాణ సభకు అంబేద్కర్ అభ్యర్థి

కలకత్తా, జూన్ 28

డాక్టర్ అంబేద్కర్ బెంగాలు అసెంబ్లీ నుండి, రాజ్యాంగ నిర్మాణ సభకు అభ్యర్థిగా నామినేషన్ వేశారు.

రాజ్యాంగ సభలో పాల్గొనడం స్వతంత్రానికి ప్రజాతంత్రానికి నీళ్ళు వదలడమే

—జోషి ప్రకటన

బొంబాయి, జూన్ 28

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పి. సి. జోషి బ్రిటిష్ ప్రతిపాదనలను కాంగ్రెస్ అంగీకరించడం భారత స్వతంత్రానికి, ప్రజాస్వామ్యానికి, ఐక్యతకు నీళ్లువదలడమే నని ప్రకటించారు.

"బ్రిటిష్‌వారు తయారుచేసిన రాజ్యాంగ నిర్మాణసభను వర్కింగుకమిటీ అంగీకరించడంవల్ల, మన స్వతంత్రోద్యమాన్ని నేరుగా ప్రమాదం ఎదుర్కొంటున్నది. స్పష్టంగా మోటుగా చెప్పవలసివస్తే మన స్వతంత్రోద్యమానికి ప్రధాన నాయకత్వం వహించే కాంగ్రెసు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలలో పడింది. కాంగ్రెసు అధర్మాల పాదను బ్రిటిష్ ప్రతిపాదనల దారి తీస్తాయంటున్నాడు. ఇదే నిజమయితే కాంగ్రెసు నాయకులు ఇన్నిరోజుల తర్వాత ఈ కొత్తసంగతిని కనిపెట్టారన్నమాట. ఇప్పటి బ్రిటిషు ప్రతిపాదనలు 1942 క్రిప్సుప్రతిపాదనలకన్నా భిన్నం కావు

"భారతస్వతంత్ర ప్రకటన జరగకముందే ఏర్పడే రాజ్యాంగ నిర్మాణసభ, సర్వ స్వతంత్ర మనడం, భారత స్వతంత్రానికి కొత్త నిర్వచనం కనిపెట్టడమన్నమాట. అప్పుడేర్పడే సభలో కేవలం ఇండో, బ్రిటిషు సంధి పత్రం ముసాయిదా మాత్రమే తయారవుతుంది. అది కూడా బ్రిటిషుప్రభుత్వం అనుమతించాలి. ఆ సభ స్వతంత్రమెలా అవుతుంది మరి.

"భారతదేశ ఐక్యతనుకాపాడిందని బ్రిటిష్ ప్రతిపాదనలను పొగడరాదు. కేవలం మిలిటరీ ఐక్యతే మిగిలింది. అదికూడా బ్రిటిష్‌వారికి అవసరం గనక ఇక సామాన్య ప్రజలకు అవసరమైన రాజకీయ ఆర్థిక ఐక్యత పోయింది. భారతదేశం, శాశ్వతంగా మత కలహాలకు తగాదాలకు నిలయంగా విభజింపబడింది.

"నిరంకుశులైన భారత సంస్థానాధిపతులు మూడోవంతు దేశమాక్రమించుకొని, నాలుగోవంతు భారతీయులపై సవారి చేస్తుండగా బ్రిటిష్ ప్రతిపాదనల్లో ప్రజాస్వామ్య స్థాపనకు అవకాశముండదు. ఇల్లా అంటే నిరంకుశతకూ ప్రజాస్వామ్యానికీ, భేదమేముంటుంది?"

జయప్రకాశ్ ప్రకటన

పాట్నా, జూన్ 28

జయప్రకాశ్‌నారాయణ్ విలేఖరులవద్ద ఇలా చెప్పారు.

"రాజకీయస్థాపన మిచ్చినప్పటికీ, నేను రాజ్యాంగనిర్మాణసభలోకి వెళ్ళను."

పార్వర్డుబ్లాకు, కాంగ్రెసు సోషలిస్టుపార్టీల సమాధానంవిషయము ఇలా అన్నాడు.

"రెండుపార్టీలుకలిసి ఏర్పడేపార్టీకి సుభాష్ చంద్రబోసే నాయకుడుగా ఉండాలన్న పార్వర్డుబ్లాకుకోర్కె విషయంలో సంధికుదరదు.

ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకత్వం నిర్ణయింపబడాలన్నారు.

దక్షిణాఫ్రికా సత్యాగ్రహం

గాంధీజీకూడ సిద్ధమౌతున్నారు

ఢిల్లీ, జూన్ 28

గాంధీజీ ఈవేళ ప్రార్థన సభలో మాట్లాడుతూ, దక్షిణాఫ్రికా భారతీయుల సత్యాగ్రహాన్ని ప్రశంసించారు. యూరపియన్ రౌడీల దుండగాలు రోజురోజుకు ఎక్కువౌతున్నప్పటికీ, సత్యాగ్రహులు శాంతియుతంగా ధైర్యంతో, పోరాటం సాగిస్తున్నందుకు శ్లాఘించారు. మానవజాతియొక్క ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే బాధ్యత భారతదేశంమీద పడిందన్నారు. అందువల్ల, దక్షిణాఫ్రికా భారతీయులు ప్రారంభించిన సత్యాగ్రహోద్యమాన్ని యావద్భారతదేశం బలపరచవలసి యుందని హెచ్చరించారు.

"దక్షిణాఫ్రికా సమస్యపై నేను 100 కి 100 పాళ్ల అహింసా విధానంతో సత్యాగ్రహం చేయవలసిన సమయం త్వరలోనే రావచ్చు. ఇతరభారతీయులుకూడా, అహింసా విధానంతో సత్యాగ్రహం చేయవలసి వస్తుంది."

అని గాంధీజీ అన్నారు. ఆ సమయం ఎప్పుడు వస్తుందో తనకు తర్వాత తెలుస్తుందన్నారు. ఈలోగా, వైస్రాయి భారతీయులు యూనియన్‌ప్రభుత్వం వారివారి కర్తవ్యం నెరవేర్చాలని ప్రబోధించారు వారి సానుభూతి ఈ ఉద్యమానికి అవసరం అన్నారు.

జిన్నా ప్రకటన

తాత్కాలిక ప్రభుత్వాన్ని వాయిదా వేయడం తప్పు

1. కాంగ్రెసు జాతీయ సంస్థకాదు ముస్లిమును కాంగ్రెసు నామినేటు చేయరాదు.

2. ... ముస్లిములకు ... ప్రాతినిధ్యం ఉండితీరాలి.

3. రాష్ట్రాలు గ్రూపులలోనుండి మొదటనే విడిపోవడానికి హక్కులేదు.

న్యూఢిల్లీ, జూన్ 27

వైస్రాయి వాగ్దానాలు

లీగు తీర్మానం

కాంగ్రెస్ ముస్లిం ప్రతినిధికాదు

మత రక్షణ

హిందూ-ముస్లిం సమాన ప్రాతినిధ్యం

ఢిల్లీలో బ్రిటిష్ మంత్రులూ వైస్రాయీ ఆడిన నాటకం

జి. అధికారి

తాత్కాలిక కేంద్రప్రభుత్వం విషయమై నాలుగు వారాలుగా ఢిల్లీలో జరిగిన సంప్రతింపులు విఫలమయ్యాయి. ...

కపట నాటకం

రాష్ట్రాలు గ్రూపులనుండి విడిపోవడం

(మిగతా 4 వ పేజీలో)

సమాన ప్రాతినిధ్యం పనికిరాదు

తాత్కాలిక ప్రభుత్వాన్ని గూర్చి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానం

ఢిల్లీ, జూన్ 26

ప్రధాన లోపాలు

కాంగ్రెసు ఆదర్శాలు

సమాన ప్రాతినిధ్యం పనికిరాదు

ప్రజాతంత్ర పరిపాలన అవసరం

పోర్చుగీస్ ఇండియాలో ప్రజాపోరాటానికి చేయూత

తాత్కాలిక ప్రతిపాదనల్లో లోపాలు

వైస్రాయికి అజాద్ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 28

తాత్కాలిక ప్రభుత్వం

ప్రభుత్వ సభ్యుల జాబితా

జిన్నా లేఖలోని అంశాలు

కాంగ్రెస్, లీగ్ నాయకులు

వైస్రాయికి సర్వాధికారాలు అప్పజెప్పారు

ప్రజలే కదిలి, నాయకుల్ని సరియైన మార్గంలో పెట్టాలి

(1వ పేజీ తరువాయి)

జిన్నా వేవెల్ లేఖలు

జూన్ 18 తేదీ జిన్నా వేవెలు కొక ఉత్తరం వ్రాశాడు. కాంగ్రెస్ లీగు సమాన ప్రాతినిధ్యం గూర్చి వైస్రాయి ఇచ్చిన వాగ్దానాలను తెలిపి చెప్పి, కొన్ని అంశాలపై వివరాలు తెలుపమని కోరాడు. జిన్నా ప్రశ్నలలో గమనించదగిన రెండు ప్రశ్నలు ఇక్కడ ఇస్తున్నాము.

1. తాత్కాలిక ప్రభుత్వ సభ్యుల సంఖ్య 14 లో ఏమైనా మార్పు వస్తుందా?

2. కాంగ్రెసుకు తాత్కాలిక ప్రభుత్వంలో మెజారిటీ ఉన్నది గనక, ముస్లిము సభ్యులు అభ్యంతరపెడితే ఏ మత సమస్య పైనగాని ప్రభుత్వం నిర్ణయించగూడదని లీగుకు వాగ్దానం ఇస్తారా?

కాంగ్రెస్ కోటాలో కూడా జాతీయ ముస్లిమును తీసుకోగూడదని జిన్నా కోరాడు. అలా అయితే కాంగ్రెస్ మెజారిటీ ఉన్నా లీగు వీటోకివ్వటమవుతుందని.

లీగు కోర్కెలు. వేవెలు వాగ్దానాలు జిన్నా ఉత్తరప్రత్యుత్తరాలను లీగుగ్గాలు అడిగినట్లు ప్రకటించారని తెలుస్తున్నది. వీనితో వేవెలు అలాగనూ ఇలాగనూ చెప్పాడని ఋజువవుతుంది. లీగుకు వ్యతిరేకంగా కాంగ్రెస్-వేవెలు రాజీకుదురకుండా చేసేందుకే ఈ ఉత్తరాలను ముద్రించారు.

అంతవరకే జరిగింది. అడాడు వెంటనే జిన్నా ప్రశ్నలు, వేవెలు సమాధానాలు తనకు సంతసమని వైస్రాయికి వ్రాశారు.

తర్వాతకూడా వేవెలుకపటనాటకమాడారు. లీగుకువాగ్దాన మివ్వలేదని, కాంగ్రెస్‌జాతీయ సంస్థలని గుర్తిస్తున్నామని వైస్రాయి కాంగ్రెసు అధ్యక్షునికి జూన్ 22 వరకు చెబుతున్నారు. కాని జాతీయముస్లిము నియమించే హక్కును ఉపయోగించ వద్దని కాంగ్రెసును కోరాడు.

అదేసమయంలోనే జిన్నాకు మరో విధంగా వాగ్దానా లిచ్చారు. తాత్కాలిక ప్రభుత్వంలోకి జాతీయ ముస్లిమును తీసుకోనని, మత సమస్యపై లీగు వీటో అధికారం ఉపయోగించవచ్చునని జిన్నాకు వైస్రాయి వాగ్దానా లిచ్చారు.

జూన్ 24 తేదీ కాంగ్రెస్ ఒక చిన్న తీర్మానం చేసింది. తాత్కాలిక ప్రభుత్వంలో చేర నిరాకరించింది. మరునటిరోజు తాత్కాలిక ప్రభుత్వంలో చేరరాదని లీగు తీర్మానించింది.

తాత్కాలిక ప్రభుత్వం అనే రోపులో కాంగ్రెసు నాయకుల్ని, లీగ్ నాయకుల్ని, బంధించి, పైన వైస్రాయి వారి కొత్తగా ఏక ఛత్రాధిపత్యం వహించవచ్చుగదా — అని అనేందారు. ఒకరితో ఒకమాట, ఇంకొకరితో మరోమాట చెప్పి, ఇద్దరినీ మోసపుచ్చాలని చూచారు. ఈ కుటిలనీతి ఇప్పుడు బైటపడినందుకు విస్మృతులైన దేశభక్తులంతా సంతోషించవలసినదే.

ఐతే, సామ్రాజ్యవాదులకీ విజయం ఎలా కలిగింది? కాంగ్రెసు నాయకులు, లీగ్ నాయకులు కలిసి శక్తివంతమైన తాత్కాలిక ప్రభుత్వం సంపాదించడానికి, ఐక్య సంఘటనతో తమ వాంఛలను ప్రకటించడం ద్వారా కాదు, ఈ పరాజయం సంభవించింది. లీగును ఓడించడానికి కాంగ్రెసు, కాంగ్రెసును ఓడించడానికి లీగు, బ్రిటిష్ మంత్రులతో వేర్వేరుగా బేరం చేయడం వల్ల సంప్రతింపులు అనుకోనివిధంగా విఫలమయాయి.

తాత్కాలిక ప్రభుత్వం వైస్రాయి కార్యనిర్వాహకవర్గంవలె కాకుండా, స్వతంత్ర ప్రభుత్వంగా వ్యవహరించాలి. వైస్రాయికి వీటో అధికారం ఉండరాదని కాంగ్రెసు నాయకులు మొదటినుంచీ కోరుతూనే వచ్చారు. వీరికి బ్రిటిష్ మంత్రులిచ్చిన జవాబు సంతృప్తికరంగా ఉన్నట్లు మౌలానా ఆజాద్ తెలియజేస్తూ వచ్చారు.

సామ్రాజ్యవాదుల ప్రతినిధి ఇచ్చిన ఆ హామీ మీద కాంగ్రెసు పూర్తిగా ఆధారపడి, లీగ్‌కంటె కాంగ్రెసుకు ఎక్కువగా రావలసిన మెజారిటీ వస్తుందనే ఆశపడింది. సామ్రాజ్యవాదుల వీటో అధికారాన్ని తొలగించేందుకు కాంగ్రెస్, ముస్లింలీగుతో కలిసి న్యాయమైన ఒడంబడిక చేసుకోవడంమాని, లీగుని ఓడించేందుకు వైస్రాయి చేసే నామినేషన్లమీద ఆధారపడింది. ఈ విధంగా కాంగ్రెసు, ముస్లింలీగు పరస్పర విద్వేషాలతో వ్యవహారం జరుపుతున్నప్పుడు బ్రిటిష్ మంత్రులు, వైస్రాయికి చక్కని అవకాశం దొరికింది. తమ ఇష్టంవచ్చిన వారిని తాత్కాలిక ప్రభుత్వంలో నామినేట్ చేశారు. ఇటు ముస్లింలీగ్‌కిగాని, అటు కాంగ్రెసుకుగాని అధికారం లేకుండా చేశారు. వైస్రాయి చేతుల్లోకి అధికారం వచ్చింది.

ఇలా జరగడంలో ఆశ్చర్యంకూడా లేదు.

లీగ్ నాయకుల ప్రజా తంత్ర వ్యతిరేకత

ముస్లింలీగు నాయకులు మరీ ప్రజాతంత్ర వ్యతిరేక ధోరణిని ప్రదర్శించారు. మరీ క్రిందకు దిగజారి పోయారు. తాత్కాలిక ప్రభుత్వానికి స్వతంత్ర ప్రభుత్వంయొక్క హోదా ఉండాలని వారుచెప్పలేదు. పైగా వైస్రాయికి వీటో అధికారం ఉండవలసిందే అన్నారు. కాంగ్రెసుకు మెజారిటీ ఉంటుంది గనుక ముస్లిముల విషయంలో అన్యాయం చేస్తుందని, అలా అన్యాయం జరక్కుండా వైస్రాయి కాపాడుతాడని, ఆశలు పెట్టుకొన్నారు. వైస్రాయి ఇచ్చిన హామీమీద ఆధారపడ్డారు. అందుకనే, తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెసు-లీగులకు సమాన ప్రాతినిధ్యం ఉండాలన్నారు. కాంగ్రెసు తీసుకొనే కోటాలోకూడా జాతీయముస్లింలకు స్థానం ఉండరాదని మంకుపట్టు పట్టారు. ఈ కోరిక, ఇప్పటి పరిస్థితుల్లో, ప్రజాతంత్ర సూత్రాలకెంత విరుద్ధమో, ఎంత దేశద్రోహకరమో, అందరికీ తెలిసిన విషయమే. వైస్రాయి సహాయంతో తమ కోర్కెలు నెరవేరేట్లు చేసుకోవాలని లీగ్ నాయకులు తాపత్రయపడ్డారు.

జూన్ 16వ తేదీని బ్రిటిష్ మంత్రులు, వైస్రాయి కలిసి నామినేట్లు చేసిన సభ్యులలో కాంగ్రెసుకు మెజారిటీ రావడం చూసి, లీగ్ నాయకత్వం ఒక కోర్కె కోరారు. ముస్లిములకు సంబంధించిన ఏ సమస్యపైనా తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలంటే, ముస్లిం సభ్యులలో మెజారిటీ అంగీకరించిన తర్వాతే తీసుకోవాలన్నారు. ఈ విషయంలో వైస్రాయి హామీ ఇవ్వాలని కోరారు. వైస్రాయి కూడా అందుకు సమ్మతించాడు. దీని అర్థం ఏమిటి? ఈ బేరం క్రింద వైస్రాయికి వీటో అధికారం లభిస్తుంది. తాత్కాలిక ప్రభుత్వాని కుండవలసిన అధికారం తన చేతుల్లో ఉంటుంది. తాత్కాలిక ప్రభుత్వం లభించకుండా పోవ

దానికి కారణం లీగు అని కాంగ్రెసు ప్రతినిధులు, కాంగ్రెసు అని లీగు ప్రతినిధులు వ్యాఖ్యానాలు రాస్తున్నాయి. కాని, నిజం ఏమంటే కాంగ్రెసు-లీగులు కలిసి భారతీయులలో ఉన్న విభేదాలు న్యాయమైన మార్గంలో పరిష్కరించుకోలేకపోయారు. కాంగ్రెసును దెబ్బగొట్టడానికి లీగు నాయకత్వం, లీగును దెబ్బకొట్టడానికి కాంగ్రెసు నాయకత్వం, బ్రిటిష్ మంత్రుల కటాక్ష వీక్షణాలకై చూచారు. బ్రిటిష్ ప్రణాళిక ఎంతవరకు తమ కనుకూలంగా ఉంటుందో అంతవరకు మార్పులు కోసం ప్రయత్నించారు. భారతీయులలో ఉన్న విభేదాలు ప్రజాభిప్రాయానికి విడిచిపెట్టి, దానికి ఉభయపార్టీలవారు కట్టుబడియుండాలని ఒక అంగీకారానికి వచ్చి బ్రిటిష్ [illegible] చెప్పాలనే నిశ్చయంతో ప్రారంభించియున్నట్లయితే ఈ దుస్థితి కలిగియుండేదికాదు.

కాంగ్రెసు వైఖరికూడా సమర్థనీయంకాదు

లీగ్ నాయకత్వం ప్రదర్శించిన వైఖరి కాంగ్రెసు వైఖరికంటె కూడా పాడుగాను, ప్రజాతంత్ర సూత్రాలకు విరుద్ధంగాను ఉన్నమాట నిజమే. ఇందులో సందేహం ఏమీలేదు. కాని, కాంగ్రెసు నాయకత్వం దీన్ని ఆధారంగా తీసుకొని, సామ్రాజ్యవాదులు నిర్మించబోయే రాజ్యాంగనిర్మాణ సభలో పాల్గొనాలని తీర్మానించడం, వైస్రాయి తన కార్యనిర్వాహక వర్గాన్ని నామినేటు చేసే హక్కు ఉంటుందనే విషయాన్ని ఆమోదించడం సిగ్గుచేటు. లీగుతో కలిసి చర్చించి, రెండు పార్టీలకూ అంగీకారయోగ్యమైన జాబితాను తయారుచేసి వైస్రాయి వీటో అధికారాన్ని రద్దు చేయడానికి బదులు, ముస్లింలీగుని పాదించేందుకు వైస్రాయి అధికారాన్ని తమ కనుకూలంగా ఉపయోగించుకోవాలని కాంగ్రెసు నాయకులు చూచారు. ఫలితం ఏమయిందంటే, సర్వాధికారాలుగల తాత్కాలిక ప్రజా ప్రభుత్వం ఏర్పడకుండా పోయింది. కాంగ్రెసు-లీగులు ఒక ఒడంబడికకు వచ్చియున్నట్లయితే, ఇప్పుడు బ్రిటిషు ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని అంతంచేయగలశక్తి, కరవుకాటకాలను ఎదుర్కోగల బలం, దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయగల అధికారం, ఆ ప్రభుత్వానికి లభించియుండేది. కాని, ఇప్పుడు యథాప్రకారంగానే వైస్రాయి, పాత కార్యనిర్వాహకవర్గం అధికారంలోకి వస్తుంది. ప్రతి విషయంలోను చేతగానితనం వెల్లడౌతుంది. ప్రజా ఉద్యమాలను అణచడానికి తుపాకులు ప్రయోగించబడతాయి.

ప్రభుత్వ ప్రకటనపై వెఱ్ఱి నమ్మకం

కాంగ్రెసు, లీగు నాయకులు ఇద్దరూ సామ్రాజ్యవాదుల రాజ్యాంగ నిర్మాణ సభ ప్రతిపాదనమనుకూడ ఇలాగే అంగీకరించారు. ఏమీలేని ఆ ప్రకటన స్వతంత్ర ప్రతీకగా ఇద్దరూ అంగీకరిస్తున్నట్లు కనబడుతుంది. ఆ ప్రకటనలోని అధ్యాయాలను, సెక్షనులను, కామాలను, వ్యాఖ్యానించడానికి నాయకులు వాదంతో సంవిద్ధ మవుతున్నారు. ఒకరు చెప్పింది సరిగాదని మరొకరు అర్థాలు లాగు తున్నారు.

విడిగా రాష్ట్రాలు, గ్రూపులుగా చేరాలన్న 19వ పేరాను లీగు నాయకులు గట్టిగా పట్టుకు కూచున్నారు. ప్రజాభిప్రాయం లెక్కించక, నిరంకుశంగా ఏర్పరచిన రాష్ట్ర వ్యవహారాల [illegible] తర్వాత బ్రిటిష్‌వారి అనుగ్రహంతో వాటిని ప్రత్యేక స్వతంత్ర రాజ్యాలుగా చేసుకో వచ్చునని లీగు నాయకులు ఆశపడుతున్నారు.

16వ పేరా 19వ పేరాను కుదించేస్తున్నది. గ్రూపులు విడిగా ఏర్పడనవసరం లేదని కాంగ్రెసు నాయకుల వాదం. తమ వ్యాఖ్యానాన్ని బ్రిటిష్ న్యాయస్థానాలు అంగీకరిస్తాయని, సంపూర్ణ రాష్ట్ర స్వపరిపాలనతో స్వతంత్ర ఐక్య భారత ప్రభుత్వం లీగు అనవసరం చూపినవారే బ్రిటిష్‌వారి ఆశీర్వాదంతో ఏర్పడుతుందని కాంగ్రెస్ వారి ఆశ.

సామ్రాజ్యవాదుల ప్రకటనం మీద ఎంత విశ్వాసం! స్వతంత్రంపై వారన్న కల్లిబొల్లి మాటలపై ఎంతనమ్మకం! అందులో సామ్రాజ్యవాదంపై కసిని ఎరుగనంత బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమం బయలుదేరుతున్న ఈ రోజుల్లో హిందువులు ముస్లిములు విస్మృతులు చేతులుకలిపి పరమనీచమైన బ్రిటిష్ పాలనను కుదమొట్టించేందుకు అంతిమ పోరాటానికి సన్నిద్ధ మవుతున్న 1946వ సంవత్సరంలో!

తర్వాత కార్యక్రమం?

మే 16వ తేదీ ప్రభుత్వ ప్రకటన స్వతంత్ర ప్రణాళిక కాదు; సంయుక్త భారత స్వతంత్ర ప్రణాళిక కాదు అని ప్రతి దేశభక్తునికీ స్పష్టంగా తెలుస్తుంది. కాంగ్రెస్ లీగుల పరస్పరం కలహించడానికి, ఒకరిమీద ఒకరు ఎత్తులు వేయడానికి కారణమయ్యే రాజ్యాంగ నిర్మాణసభను బ్రిటిష్‌వారు తయారుచేస్తారు. ఆ రాజ్యాంగ నిర్మాణసభలో, లీగుతో పోరాడేందుకు కాంగ్రెస్ సంస్థానాధిపతుల తోడ్పాటు కోరుతుంది. అయితేనేమో వారు ప్రజా ఉద్యమాలను విచ్ఛిన్నంచేయడానికి అందుకూలంగా నాయకులను ఉపయోగిస్తుంటారు. 12 వారాల సంప్రతింపుల తర్వాత ఇదీ నేడు దేశపరిస్థితి. మననాయకులు అవలంబించిన దివాలాకోరు రాజీ ప్రవృత్తే దీనికంతకూ కారణం.

కాంగ్రెసు తాత్కాలిక ప్రభుత్వ ప్రతిపాదనను నిరాకరించి, రాజ్యాంగసభ ప్రతిపాదనను అంగీకరించింది. కాంగ్రెస్ కన్నా పై యెత్తువేసి, బ్రిటిష్ అనుగ్రహం ఎక్కువగా పొందాలని లీగు, రెంటినీ అంగీకరించింది. ఇద్దరూ పావులను బ్రిటిష్‌వారి చేతుల్లో ఉంచివేసి, బ్రిటిష్‌వారు తర్వాతేంచేస్తారా అని కాచుక కూర్చున్నారు. కాని మే 16 ప్రకటనలో వెల్లడించినదానికంటె, వైస్రాయికి బ్రిటిష్ మంత్రులకు ఎక్కువ మేధా సంపత్తి లేదు. కాంగ్రెస్, లీగు ప్రజాపీడితంనుండే తర్వాత కార్యక్రమం రావాలి. తమ సంయుక్తంగా సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించడానికి సన్నద్ధులవుతుండగా, తమ నాయకులు రాజీ పద్ధతి సవలించడం సరికాదని ప్రజలే నాయకులకు చెప్పాలి. [illegible] రాష్ట్రాలకు స్వయంనిర్ణయ హక్కును గుర్తించాలి. ఐక్య భారతదేశ, పాకిస్థాన్ సమస్యలను ప్రజల ఓటింగుకు వదిలివేయ్యాలి. సంస్థానాలలో బ్రహ్మాండంగా చెలరేగుతున్న ప్రజాపోరాటాలతోను, బ్రిటిష్ ఇండియాలో ఆహారానికి, జీతాలకు, ప్రజాస్వామ్యహక్కులకు జరుగుతున్న ప్రజా [illegible] నాయకులు చేతులు కలపా[illegible]

నూతన ప్రజా మంత్రివర్గాలు

విద్యావిధానంలో మార్పులు తీసుకురావాలి

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ నాగపూరు సమావేశ తీర్మానాలు

జూన్ 9 ఆతపమంతా మబ్బులతో నిండి ఉంది. అయినా లెక్కచేయకుండా విద్యార్థుల ఊరేగింపు సాగుతూనే ఉంది. మహాసభ చివరిదినమది. 4 రోజులు నాగపూరులో సమావేశమై తీసుకున్న నిర్ణయాలను ప్రజా సామాన్యమునకు తెలియజెప్పుటకు ఏర్పరచిన సభ అది. విద్యార్థి మహాసభ ఊరేగింపు బానిస విద్యా విధానం నశించాలని, స్వతంత్ర్య భావాలను రేకెత్తించు విద్యా విధానం రావాలని — షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలని; బ్రిటిష్ ప్రతిపాదనల వెనుక ఉన్న సామ్రాజ్యవాదుల మోసాన్ని చూడాలని "సంస్థాన ప్రజా ఉద్యమాలను బలపర్చాలని, తెల్ల సైనికులందరు వెంటనే వైదొలగాలని" నినాదాలతో పట్టణ వీధులనుండి సాగుతుంది.

అధ్యక్షోపన్యాసం

బహిరంగసభ చిన్నీస్ పార్కులో జరిగింది. భగత్‌సింగ్ అనుచరుడు, లాహోరు కుట్రకేసు ఖైదీ కొద్దినెలల క్రితమే విడుదలై వచ్చిన కామ్రేడ్ జయదేవ్‌కపూరు సభ కధ్యక్షత వహించారు. కామ్రేడ్ కపూర్ తన అధ్యక్ష ఉపన్యాసంలో యిట్లు ఉపన్యసించారు. "మన ప్రధాన రాజకీయ పార్టీలలో ఐక్యత లేకపోవుటచే నేడు బ్రిటిష్ మంత్రులు తమ సామ్రాజ్యవాద పద్ధతిలో ఒక రాసినప్లాను తయారుచేశారు. దానిపై సంతకములు పెట్టమని మన నాయకులను కోరుచున్నారు. మన నాయకుల మధ్యే ఐక్యతుంటే మనం స్వతంత్ర్య భారత రాజ్యాంగ చట్టాన్ని తయారుచేసుకొని సామ్రాజ్యవాదుల ముందుంచి - దీన్ని మీరంగీకరించి ఇండియాను ఖాళీచేయమని చెప్పగల్గెడివారం. భారతదేశములో ఇంగ్లీషు సైన్యాలుండరాదని, స్వదేశసంస్థానాలుండరాదని - గ్రూపుల నిర్బంధం పనికిరాదని స్పష్టంచేసి యుండేవారం. దీనినంగీకరించక పోతే మా బలమైన భుజాలతో మిమ్ము యిచ్చటనుండి నెట్టివేసేయగలమని ఖచ్చితంగా చెప్పగలిగెడివారం."

మహాసభకు 6 వేల ప్రజలు హాజరయ్యారు. కామ్రేడ్ సత్యపాల్ డాంగ్, అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి మహాసభ తీర్మానములను గూర్చి - ముఖ్యంగా రాజకీయ, విద్యా, రైతు, సంస్థానములపై తీర్మానములను గూర్చి వివరించి ప్రజల కర్తవ్యమును స్పష్టపరచారు. విద్యా విషయంలో తీవ్రమైన మార్పులు జరుగుటకు, టెక్నికల్ విద్యలను అభివృద్ధి చేయుటకు ప్రజలందరు విద్యార్థి ఫెడరేషన్ ఆందోళనను బలపర్చాలని, కాంగ్రెసు, లీగు మంత్రివర్గములపై వత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు.

సంస్థానాల స్వతంత్ర్యం పేరుతో సాగుతున్న రాక్షస పరిపాలనను వివరించుతూ గ్వాలియరునుండి వచ్చిన విద్యార్థి ప్రతినిధి ఉపన్యసించారు.

అన్నిరాష్ట్రాలనుంచి 460 మంది ప్రతినిధులు

మహాసభకు భారతదేశములోని అన్ని ప్రాంతములనుండి 460 ప్రతినిధులు ప్రేక్షకులు హాజరయినారు. 30 మంది సంస్థానము లన్నింటిలోనుండి హాజరయ్యారు. వచ్చిన ప్రేక్షకుల ప్రతినిధులతో 40 మంది వరకు స్త్రీవిద్యార్థులున్నారు.

మహాసభ మొదటిదినం 'కాన్వకేషన్' హాలులో ప్రారంభమయింది. ఆహ్వాన సంఘాధ్యక్షుడయిన కామ్రేడ్ బర్ధన్ ప్రతినిధుల నందరనూ ఆహ్వానించారు. కామ్రేడ్ జయదేవ్ కపూరు మహాసభను ప్రారంభించుచూ, తాను విద్యార్థిగానున్న కాలములో తన ఊహల నెల్ల నేడు విద్యార్థులు ఆచరణలో పెట్టుచున్నారు. నూతన సమాజ నిర్మాణమునకు నేటి విద్యార్థులెల్లరు మార్గదర్శకులు కాగలరో భగత్‌సింగ్ మున్నగు తన సహచరులు చేసిన త్యాగంచే నేటివరకు భారత యువకుల కెల్ల ఆదర్శమయినారో వివరించారు. దేశ స్వాతంత్ర్య కార్యక్రమములో విద్యార్థులు ముందుండాలని హెచ్చరించారు. సామ్రాజ్యవాదుల ప్లానులను వివరించి, విద్యార్థుల కర్తవ్యమును స్పష్టపర్చారు.

మహాసభ కార్యక్రమమును నడుపుటకు ప్రతినిధులనుండే యీ క్రిందివారిని అధ్యక్షవర్గంగా ఎన్నుకొన్నారు. సమావేశమున కొకరు అధ్యక్షత వహించారు. కామ్రేడ్స్ రమేన్ బెనర్జీ, యస్. వి. నరసయ్య, రామూర్తి, మోటయ్యా ప్రభాత్.

బ్రిటిష్ మంత్రుల ప్రణాళిక బానిసత్వాన్ని స్థిరం చేసేది. సమావేశం మహాసభలోని ప్రధానోద్దేశం ఎన్నికల అనంతరం ఏర్పడిన రాజకీయ పరిస్థితులను సింహావలోకనం చేసుకొని నూతన మార్గమును నిర్ణయించు కొనుట. నూతనంగా ఏర్పడిన ప్రజా మంత్రి వర్గాలు విద్యా విధానంలో తీసుకొనవలసిన తక్షణ చర్యలను గురించి చర్చించుట.

యస్. వి. నరసయ్య

మహాసభ చర్చలలో ప్రధాన స్థానమలంకరించిన తీర్మానములు—రాజకీయసంస్థాన విద్యా తీర్మానములు.

రాజకీయ తీర్మానం స్పష్టంగా బ్రిటిష్ మంత్రివర్గపు ప్రతిపాదనలు స్వాతంత్ర్యం ఇచ్చేవికావు — భారతదేశం బానిసత్వంలో మగ్గుటకు క్రొత్త ప్లానుఅని స్పష్టపరిచింది. కాంగ్రెసు లీగులు కలసి భారతదేశమునుండి బ్రిటిష్ సైన్యములను వెంటనే తొలగించాలని, సంస్థాన ప్రజలకు రాజ్యాంగ పరిషత్తుకు ప్రతినిధులను ఎన్నుకొను హక్కు ఉండాలని, ఖచ్చితంగా ప్రకటించాలి.

పై కోర్కెలు సాధించడానికి కాంగ్రెసు, లీగుల నెరపనున్న ప్రజల ప్రతి పోరాటాన్ని బలపర్చుతామని హామీ ఇచ్చింది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటము లన్నింటిలోను ముందుంటామని, విద్యార్థులలో ఐక్యతను నిర్మించమని విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

స్వాతంత్ర్య విద్యా విధానం కావాలి

నేటి విద్యా విధానములోని ప్రధాన లోపాలను, అందులోని సామ్రాజ్యవాద విధానాన్ని ఎత్తిచూపుతూ, అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు, లీగు మంత్రివర్గంలో వెంటనే విద్యా విధానంలో తీవ్రమైన మార్పులు తేవాలని కోరుతూ, కొన్ని ప్రధాన సూచనలను చేసింది. సీట్లు, ఫీజుల సమస్యలను, పరీక్షలు, ఉపాధ్యాయులు, బోధనా పద్ధతులను, వెనుకబడ్డ తరగతులు, స్త్రీ విద్యనుగూర్చి, వృత్తి విద్యలగూర్చి సూచనలు చేసింది.

విద్యార్థుల నెదుర్కొనుచున్న సమస్యలనెల్ల పరిష్కరించుటకు తీర్మానమొక చక్కని మార్గము చూపించింది. విద్యా తీర్మానంపై ప్రతి రాష్ట్ర ప్రతినిధుల సమావేశంలోను తీవ్రమయిన చర్చలు జరిగినాయి. ఈ ఒక్క తీర్మానమునకే 80 పైగా ప్రతిపాదనలు సూచించారు ప్రతినిధులు.

వివిధ శాఖలలోని విద్యా విషయములను యింకా గాఢంగా చర్చించుటకు ప్రత్యేక కమిషన్ల క్రింద - వైద్య, ఇంజనీరింగు, సైన్సు, ఆర్ట్సు, వ్యాపారసంబంధమైన విద్యా మున్నగు శాఖలనుండి వచ్చిన ప్రతినిధులు సమావేశమై చర్చించారు. ఇంజనీరింగు విద్యార్థులు తమ నేర్చు విద్య తమనెల్ల దేశాభ్యుదయానికి తోడ్పడు యింజనీర్లగుటకు తోడ్పడుటలేదో - బోధనా శిక్షణాలయంలోని లోపములను ఎత్తిచూపుతూ నిరూపించారు.

వ్యాపార శాఖకు సంబంధించిన విద్యను నేర్చుకొను విద్యార్థులు వ్యాపార ప్రపంచమునకు తమ విద్యకు ఎట్లు సంబంధం లేదో, కంపెనీలలో లేఖలు ఎట్లు వ్రాయవలెనో గూడ వారికెట్లు తెలియదో చక్కని ఉదాహరణలతో ప్రతినిధుల ముందుంచారు. ప్రతి కమిషన్ తమ తమ విభాగ పరిస్థితుల రిపోర్టుల నిచ్చుచూ - తక్షణ అభివృద్ధికి అవసరమైన సూచనల నిచ్చారు.

మహాసభకు ప్రత్యేక ఆహ్వానంపై హాజరయిన ఒక బెంగాలీ ప్రముఖ ప్రొఫెసరు విద్యా తీర్మానంపై విద్యార్థుల చర్చలను, తీర్మానములనువిని మురిసిపోయారు. విద్యార్థి సోదరుల సూచనలు, చర్చలూ తనకు విద్యా సమస్యల నర్థంచేసుకొనుటకు ఎంతో తోడ్పడినవని తన అభిప్రాయమును తెల్పారు.

స్వదేశ సంస్థానాలు నిర్మూలనమవాలి

సంస్థానములనుండి హాజరయిన ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమై తమ సమస్యలనెల్ల చర్చించారు. ప్రతి సంస్థానములోను ప్రజలకు బాధ్యతాయుతమైన ప్రభుత్వం గావాలని, పౌరసత్వ హక్కులు గావాలని, రాజ్యాంగ నిర్మాణసభకు సంస్థాన ప్రజలకు ప్రతినిధుల నెన్నుకొను హక్కు ఉండాలని తీర్మానించారు. ఒక్కొక్క సంస్థానంలోని నిరంకుశత్వం దానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నడుపుచున్న పోరాట గాథలను వింటూంటే ప్రతినిధులు ఉద్రేకంతో ఊగారు. మైసూరు ప్రభుత్వం ఒక విద్యార్థిని— ఇసునూరులో 1942లో జరిగిన ప్రజాపోరాటాన్ని నడిపినందుకు యావజ్జీవ ఖైదీక్రింద నిర్బంధింపబెట్టి హింసలను వర్ణించుతుంటేను, త్రైసారమల్ జైల్లో ప్రభుత్వం ప్రజానాయకుడైన సాగర్‌మల్ గోపాను కిరసనాయిలుపోసి తగులబెట్టి ఆత్మహత్య చేసుకొనినాడని ప్రచారంచేసిన గాథను వివరించుతుంటేను అందరి రక్తం ఉడికిపోయింది. స్వదేశసంస్థానాలు నశించాలి, నల్లదొరలు నశించాలనెడి నినాదాలతో హాలు దద్దరిల్లింది.

రైల్వేసమ్మె, ఉపాధ్యాయుల జీతాలు, నల్లవిద్య; ఆసియా ప్రజలస్వాతంత్ర్యపోరాటం, పాలస్తీనా, దక్షిణాఫ్రికా భారతీయుల హక్కులు, కార్మిక కర్షకుల పోరాటాలు, ఆహారసమస్య మున్నగు అనేక సమస్యలపై తీర్మానములు చేసింది. అంగీకరించిన ప్రతి తీర్మానంపై తక్షణం ఆందోళన చేయవలసిందిగా అన్ని స్థానిక విద్యార్థి సంఘములను నాదేశించింది.

"స్టూడెంటు" పత్రిక

"స్టూడెంటు" అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ పత్రిక. ఆర్థిక ఇబ్బందులచే మొన్న కొన్నినెలలలో పత్రికను ఆపవలసి వచ్చింది. మహాసభలో తిరిగి పత్రికను స్థాపించుటకు ప్రతి ప్రతినిధి తన శక్తి కొలది యీయమని నిధులకు పత్రికా సంపాదకుడు కామ్రేడ్ మూర్తజాసేన్‌గుప్త విజ్ఞప్తి చేశారు. అందునుండి, 25 రూ. వరకు విరాళాలు వచ్చాయి. కళ్ళజోళ్లు, పెన్ను, వుంగరాలు, లోలకులు, ఒకచేతిమిటి తమ వద్ద నున్నవి విద్యార్థులు తమ పత్రికను నిలబెట్టుటకు విరాళముల క్రింద యిచ్చినారు. "స్టూడెంటు" పత్రికా నిధికే కామ్రేడ్ గోల్వాలా ఫొటో నొకదానిని వివిధ రాష్ట్రముల మధ్య వేలం వేయబడినది. కామ్రేడ్ గోల్వాలా అందరికి ప్రియమైన విద్యార్థి నాయకులలో ఒకరు. ఈరోజు మనలో లేరు. అన్ని సంఘాలపోటీతో పాల్గొన్నవి. చివరి పోటీ ఆంధ్ర, బెంగాలు, ఢిల్లీల మధ్య నడిచింది. ఆంధ్ర ప్రతినిధులు 880 రూ.ల వరకు పాడి ఫోటోను గెల్చారు. గోల్వాలా యొక్క విజయసి స్మృతి చిహ్నం నిర్మాణం. "స్టూడెంటు" పత్రికనిర్వాహకి నవి. దానికి గోల్వాలాను ప్రేమించు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకొనవలయునని ప్రతి ఒక్క ప్రతినిధి గుర్తించారు.

విద్యార్థి ఫెడరేషన్ సభ్యులుగా వీలయినంత హెచ్చుమందిని చేర్పించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయుటకు ప్రతిజ్ఞ తీసుకొన్నారు. సంవత్సరాంతమునకు ఒక లక్ష సభ్యత్వమును చేయ నిశ్చయించుకున్నారు.

మహాసభకు హాజరయిన ప్రతినిధులందరు మహాసభలో జరిగిన చర్చలను తమ సంతృప్తి వెల్లడించారు. అనేకమంది అనుభవజ్ఞులైన విద్యార్థి నాయకులు యింత కట్టుదిట్టముగా, ప్లాను ప్రకారం చర్చలు జరిపిన మహాసభ విద్యార్థి ఉద్యమ చరిత్రలో ఒక్క పాట్నా మహాసభతో మాత్రమే పోల్చగలమన్నారు. ప్రతినిధులందరు తమ కర్తవ్యము తమ యెదుట స్పష్టంగానున్నదని, తమ తమ రాష్ట్రములలో మూలమూలలకూ విద్యార్థి ఉద్యమమును ముందుకు కొనిపోతామని దీమాతో తమ రాష్ట్రములకు బయలుదేరారు.

* విజ్ఞానం వికాసం

నోట్లో వేళ్లు

కె. లక్ష్మీనారాయణ

క్రొందరు తల్లిదండ్రులకు పాపం అదో పెద్ద సమస్య అయిపోతుంది. చంటిపిల్లలు అస్తమానూ నోట్లో వేళ్లు పెట్టుకుని చప్పరిస్తూ వుంటారు. అది మాన్పించడానికి ఆ తల్లిదండ్రులు నానా అవస్థలూ పడుతూ వుంటారు. పిల్లల వేళ్ళకి చేదుగా వుండే తైలాలు పూయడం, లేకపోతే గుడ్డలు చుట్టడం, ఇంకా మానకపోతే ఆ చేతిని కాలికో, పొట్టకో కట్టివేయడం—ఇలాంటి పనులెన్నో చేసి చాలా తంటాలుపడుతూ వుంటారు. వేళ్ళమీద వాతలు పెట్టే మూర్ఖులు కూడా లేకపోలేదు.

అయితే ఆ తల్లిదండ్రులకు ఎందుకింత తాపత్రయం? ఎందుకింత హింస పెడతారు పిల్లల్ని?

ఏమీలేదు. పిల్లలు అలాగ అస్తమానూ నోట్లో వేళ్ళుపెట్టుకుని చప్పరిస్తూ వుండడంవల్ల ఎత్తుపళ్ళు వస్తాయని వారి భయం. అంతే.

●

కాని అవన్నీ పాపాయికి ఎంత బాధాకరంగా వుంటాయో ఎప్పుడైనా ఆలోచించుతారా అని ప్రశ్నిస్తాను.

ఆలాంటి పనులన్నీ చేస్తే పాపాయి ఎంత చికాకు పడతాడు? ఎంత గిజగిజలాడిపోతాడు? వాడిని ఎంత పెద్ద నిర్బంధంలో వుంచినట్లు ఎంత చిన్నతనంగా వుంటుంది వాడికి? అలా చేస్తూంటే ఎంత కోపం వస్తుంది పాపాయికి? వూరికే కోపంతో ఏడవడమే కాదు. నిజానికి వాడి హృదయాన్ని పెద్ద భయం ఆవరించుతుంది. వాడి గుండె పరికిదైపోతుంది. ఎంతో హడిలిపోతాడు పోవాడు.

పాపాయికి ఎత్తు పళ్ళు వచ్చేస్తాయోననే భయం తప్ప, వాళ్ళ అమ్మ, నాన్న వాడి మనస్సు ఎంత బాధపడుతుందో వూహించరు.

ఇంతకీ ఇదెంతవరకు నిజమో వారెప్పుడైనా తెలుసుకున్నారా? లేదు. ఇప్పుడు నేను అది వట్టి అనవసర భయం అని అంటే, వారికి ఆశ్చర్యం కలగవచ్చు!

నోట్లో వేళ్లుపెట్టుకోడానికీ ఎత్తుపళ్ళు రావడానికీ ఏమీ సంబంధం లేదు. ఎత్తుపళ్ళు అంటురావు. గొంతులోకి ముక్కు రంధ్రాలలో అటంకం కలిగించేదేదో వుండటంవల్లనే ఎత్తుపళ్ళు వస్తాయి. ఇది ఆధునిక శాస్త్రజ్ఞులు పరిశోధించి తెలుసుకున్న విషయం.

— అందుచేత నోట్లో వేళ్ళుపెట్టుకుని కూర్చుంటున్నారని మీ పసిపిల్లల్ని హింసలు పెట్టకండి. ఎత్తుపళ్ళు వస్తున్నాయని అనుమానం వుంటే, వెంటనే డాక్టరు (ముక్కు విషయంలో ప్రవీణుడు) దగ్గరకువెళ్లి, ముక్కును పరీక్ష చేసి బాగుచేయించండి.

●

పోతే ఒక ప్రశ్న మిగిలేపోయింది. అయితే మరి పిల్లలు నోట్లో వేళ్ళు ఎందుకు పెట్టుకుంటారు?

దీనికి పిల్లల మనస్తత్వం కొంత తెలుసుకోవడం అవసరం.

పిల్లలు తల్లి ఒడిలో పాలుతాగుతూ వున్నప్పుడు వాళ్ళ మనస్సు ఎలావుంటుంది? తమ కష్టాలన్నీ తీరిపోయాయనుకుంటారు. తామెంతో సురక్షితంగా వున్నామనుకుంటారు. బాగా జ్ఞానం వచ్చేవరకు, ఏప్రమాదం వస్తుందనుకున్నా, పిల్లలుముందు తల్లిదగ్గరకు పరుగెత్తుకెళ్లి ఆమెను కౌగలించుకొంటే తమ కేమీ భయం లేదనే భావిస్తారు. ఈ మనస్తత్వానికి కారణం ఏమిటి? పిల్లలకు మొదట కల్గే బాధ ఆకలి. తల్లి స్తన్యపానంతో గాని, పోతపాలతో పెరిగే వాళ్ళయితే పాలపీకను చప్పరించడంలో గాని అది తీరిపోతుంది.

నోట్లో వేళ్లు పెట్టుకోడానికి వెనుకనున్న మనస్తత్వం ఇదే. కొంత భయమో, నిస్సహాయతో వాళ్ళలో ఏ మూలో కొంచం వున్నప్పుడల్లా వాళ్ళకి తెలియకుండానే వేళ్ళు నోట్లోకిపోతాయి. నోట్లో వేళ్లుంటే వాళ్ళు కొంత రక్షణ వున్నట్లు భావిస్తారు.

అంచేత నోట్లో వేళ్ళు పెట్టుకోడం వల్ల ఏమీ ప్రమాదం లేదు. కాని దానిని మాన్పించడానికి మనం చేసే పనులవల్ల ప్రమాదం వుంది. పిల్లల మనోవికాసానికి చాలా హానికలుగుతుంది.

కొంతమంది 7, 8 ఏళ్ళువచ్చేవరకూ కూడా వేళ్ళు నోట్లో పెట్టుకుంటూనే వుంటారు. అంటే అప్పటికి కూడా ఆ పిల్లలకి స్వయంగా తన పని తాను చూసుకునే శక్తి రాలేదన్నమాట. ఇంకా వాళ్ళలో నిస్సహాయత వుందన్నమాట. అంటే పసితనంలో వాళ్ళకి అనవసరంగా ఎక్కువ రక్షణలు కలుగజేసి పెంచారన్నమాట. ఇలా పెంచకూడదు. అలాఅయితే పెద్దవాళ్ళయాకకూడా వాళ్లే పనీ స్వయంగా చేసుకోలేని అసమర్థులవుతారు.

సహించం

మాచిరాజు సాంబశివరావు

●

ఇంకెన్నాళ్ళు సహించం?
స్వేచ్ఛనికష్టపెసిన తిరుగుబాటు సంకెళ్ళు
దేశభక్తుల ప్రాణాలు నలిపేసే ఈ కత్తులు
స్వాతంత్ర్య పిపాసుల మెళ్ళకో ఈ ఉరిత్రాళ్ళు
పరాయి ప్రభుత్వపు మితిమీరిన అత్యాచారాలు
ఖూనీపిశాచపు ప్రళయ నృత్యాలు, ఈదనిద్ర
పిశాచీ వికటాట్టహాసాలింకెన్నాళ్ళు సహించం?
ఇంకెన్నాళ్ళు చూడం?
చెమటను తడసిన సిపుల కొరడా వాతలు
నిరపరాధులగు కష్టజీవుల రుధిర ప్రవాహాలు
కూలీ తలలపై తెల్ల, నల్ల దొర్ల బూట్ల తాండవాలు
కష్టానికి న్యాయమైన ప్రతిఫల మడిగే శ్రామిక జీవుల
దేహాలపై వర్షించే తుపాకి గుళ్ళు
హిమాలయాన్నే ధిక్కరించే ఆకలి కాహంతి అయిన
శవాల గుట్ట లింకెన్నాళ్ళు చూడం?
ఇంకెన్నాళ్ళు వినం?
తిండికి అలమటించే అన్నార్తుల హాహాకారాలు
ధనవంతుల పాదాలక్రింద నలిగే దీనుల మూల్గులు
జీవితాలనే యంత్రాలకి బలిచేసిన దీనుల శయదగ్గులు,
త్రాగ పాలు లేని పసిబిడ్డల కేకలు: నిస్సహాయతా
శ్రామిక జీవుల నిట్టూర్పు లింకెన్నాళ్ళు వినం?
సహించం, సహించం, ఇంకెన్నాళ్ళో సహించం.
సామ్రాజ్య వాదులకి సమాధులు సిద్ధం చేసాం.
క్విట్ ఇండియా, క్విట్ కాశ్మీర్
ఇవే స్వాతంత్ర్య నినాదాలు,
తుంటరిని సంఘాన్నే కాలతోసి, ఒక నూతన
స్వర్గతుల్యమౌ సంఘం నిర్మిస్తాం.

ఆనాడు నీవు చూచిన

రచన
అమృతరాయ్

ప్రియమైన ఉమకు,

నేను నీకీజాబు అలహాబాద్ నుంచి వ్రాస్తున్నా. అలహాబాద్ అంటే-పూర్వం నీవు చూచిన అలహాబాద్ అనుకుంటావేమో! అదిగాదు. ఆ అలహాబాద్ మాయమై రెండు మూడు రోజులైంది.

భూకంపం ఏమైనా వచ్చి పట్టణం లోని మేడలూ-మిద్దెలూ గుళ్ళు-గోపురాలు అన్నీ ముక్కచెక్కలై పోయాయనిగాని, రోడ్లూ-సందులూ అన్నీ బ్రద్దలై నీటిమయమై పోయాయనిగాని అనుకుంటావేమో! అలాంటిది ఏమీ జరుగలేదు, ఇళ్లూ-వాకిళ్లన్నీ యథాప్రకారంగానే వున్నాయి. బజార్లుగూడా మునుపటిమాదిరిగానే బార్లుదీరివున్నాయి. నీటిల్లో మార్పంటూ ఏమీలేదు.

కాని, నీకుచిరపరిచితమైన ఆ అలహాబాద్ నగరం పూర్తిగా నామరూపాలు లేకుండాపోయింది; ధ్వంసమైపోయింది. ఐతే-పట్టణవాసులందరూ ఇంకా సజీవంగానే వున్నారు. మనుష్యుల ముఖాలు గూడా దాదాపు నీవు చూచినప్పటి లాగానే వున్నాయి. కాని వాటిల్లో వక్రత ఏర్పడింది. ఎవరో మిషన్‌లో పెట్టి ఆ ముఖాలన్నిటినీ కొంచెం వంకరగా-ఒక వైపుకు త్రిప్పివేసినట్టు కనుపించుతూవుంది. కాని ఎలాగో?.... ఏ వైపుకో? ఇవేమి నాకు బోధపడ్డంలేదు.

పైకి మానవాకృతులన్నీ నీవు చూచినప్పటిలాగానే వున్నా-మనుష్యులు మునుపటి మనుష్యులూ గాదు; పట్టణం మునుపటి పట్టణమూగాదు ఉమా! నేను వ్రాసే విషయాలను అపార్థం చేసుకోకు ధ్వంసమై-భూస్థాపితమై పోయిన ఆ పూర్వపు అలహాబాద్‌లో—పాలు-పెరుగులు పొంగి-పొరిలేవనీ, ప్రజలందరూ దుఃఖ-దారిద్ర్యాలు లేకుండా ప్రొద్దుగూకులూ ఆనందక్రీడాకలాపాల్లో మునుగుతూ-తేలుతూ వుండేవారనీ, పట్టు-పీతాంబరాలు ధరించి పంచభక్ష్య పరమాన్నాలు ఆరగిస్తూ వుండేవాళ్ళనీ, నేను లేనిపోని బూటకపు కబుర్లు చెప్పడం లేదు. ఆ అలహాబాద్‌లోనూ-ప్రజలు చివిగిపోయిన గుడ్డపీలికలను మొలలకు చుట్టుకొని విచ్చలవిడిగా సంచరిస్తూ వుండేవారు; నిత్యం అన్నార్తుల హాహాకారాలు, ఆర్తనాదాలు మిన్ను ముట్టుతూనే వుండేవి. నూటికి ఏ వొకళ్ళిద్దరో తప్ప—జనానీకానికి జీవితంమీద విరక్తి అసహ్యం పుట్టుతుండేది; సంతోషం ఆనందం, దుఃఖం-అంటే వాళ్ళకి అర్థమయ్యేవికావు; దైన్యం, ఔదాసీన్యం వారి ముఖాలనుంచి తొంగిచూస్తూ వుండేవి....

ఇప్పుడు ఒకళ్లూ, ఇద్దరూ-చెదురుమదురుగా రోడ్లమీద తిరుగుతూ వుండటం చూస్తూన్నాను. వాళ్ళ మెడలమీద నేడు మునుపటి మానవముఖాలు లేవు. సజీవమైన మట్టిముఖాలు మాత్రం అమర్చబడి వున్నాయి. ఇది ఏ ఒకళ్ళిద్దరి విషయంగాదు. పట్నవాసు లందరూ ఇలాంటి మట్టి ముఖాల్ని తగిలించుకున్నారు. రాక్షసత్వం, క్రౌర్యం, వాటిల్లో మంచి బుసలుగొట్టుతూ ముందుకొస్తూన్నాయి. మనిషి మనిషినిచూచి-ఏదో అడవిమృగాన్ని చూచినట్టు బెదిరిపడుతున్నాడు. వెర్రి ఆవేశంతో, భయంతో వుద్రిక్తుడౌతున్నాడు. ఏ వ్యక్తికీ తన ఇరుగు-పొరుగు వానిమీద విశ్వాసం లేదు; తన అన్నదమ్ములమీద నమ్మకం అంతకు ముందేలేదు; రోజురోజుకీ తన ఆత్మమీదే తనకు విశ్వాసం లేకుండా పోతూంది. ఎందుకో తెలుసా? ప్రతివాడు రక్తపిపాసతో తహతహలాడుతున్నాడు. హృదయానికి దాదాపు ఆరు అంగుళాలకు పైన ప్రతివాడు ఒకమంటి రంగుజాడీ తగిలించుకున్నాడు. ఆ జాడీ మూతినుండి క్షణక్షణం విషం బొట్లు బొట్లుగా వర్షించుతూవుంది. ఈ విషవర్షంలో తడిసి మానవుని హృదయం వివేకం కాస్తా.......

బజారు బజారుకు గల్లీగల్లీకి పహరా వుంది. వీధులన్నీ జనసమర్దంలేక పాడుపడి వున్నాయి. నేడు ఆ వీధుల్లో నడిచేది ప్రజలుగాదు; మిలిటరీ టోపీలు ధరించి చేతుల్లో తుపాకి కత్తులు పట్టుకొని ప్రభుత్వ భృత్యులు పచార్లు చేస్తున్నారు. రోడ్ల మలుపుల్లో సిపాయిలు గుంపులు గుంపులుగా కూర్చొని సిగరెట్లు-బీడీలు తగలేస్తూ-వికటాట్టహాసం చేస్తూన్నారు. అప్పుడప్పుడూ కుక్కల ఏడ్పులు మాత్రం దూరదూరంనుంచి వినవస్తూ వున్నాయి. ప్రజానీకం అంతా గుప్పుడు-చప్పుడు లేకుండా ఇళ్ళల్లో నక్కివుంది.

ఉమా! నిన్నరాత్రి....నిన్నరాత్రి ఇక్కడ తుపాను వచ్చింది. మేఘాలు బాగా పట్టుకొచ్చాయి. పట్టణం అంతా గాఢాంధకారం వ్యాపించింది. దానికి తోడు గాలి దుమారం గూడా వచ్చింది. ప్రపంచమంతా ఈ ధూళిలో మునిగిపోతుందా అనిపించింది.

కాని, ఈ తుపానుకు పూర్వం-రెండురోజులకు ముందు ఒక గొప్ప తుపాను ప్రారంభమైంది. భయానక కోప తాపాలు, మత విద్వేషాలతో ప్రారంభమైన ఒక కొత్తరకపు తుపాను అది. ఆకాశం అంతా అంతఃకలహమేఘాలతో ఆవృతమైపోయింది. అసహనం, ప్రతీకారం అనే మెరుపులు కళ్ళకు మిరుమిట్లు గొల్పాయి. రక్తం వర్షించింది. అలహాబాద్ గడ్డమీద రక్త స్రవంతులు ప్రవహించాయి.

(మిగతా 10 వ పేజీలో)

కాశ్మీరు

వాసిరెడ్డి భాస్కర్రావు

●

తరతు కత్తుల తోడ ఓరాజా
ప్రజల
కుత్తుకలు గోసేటి యమరాజా,
మా ఫిరంగి గుండ్లు కురిపించి తున్నావు,
తరం పరంపరలుగా జన సమూహాము పైకి
బెదిరి పోవరు ప్రజలు ఓరాజా
నీవు
అదిరి పడబోకోయి యమరాజా,
నలుదిక్కులను ముట్టి చెలరేగుచున్నట్టి,
ప్రళయాగ్ని వలె మండు ప్రజల కోపాగ్నిలో
మిడతవై పోతావు ఓరాజా,
నీవు
మిడిసి పడ బోకోయి, యమరాజా,
కంఠ కానరముతో కాశ్మీర సింహాన్ని
పండిత నెహ్రూని, బంధించి నావంట
కొండపై దీకొంటె ఓరాజా
గొర్రె
తల పగిలి పోతాది యమరాజా,
ప్రజల నెత్తురు త్రాగి బలసి కొవ్వెక్కిన
రాజు లందరు నేడు బూజు పడుతున్నారు
సెలవు చీటి ఇదిగో ఓరాజా
పగటి
కలలు గన బోకోయి యమరాజా
కాలకింకరులు సిపోలీసులను బంపి
కూలి రైతుల పైన కాలిపించావంట
ఎన్నాళ్లు లేవోయి ఓరాజా
ఇంక
మూన్నాళ్ల మురిపెమే యమరాజా
నందనోద్యాన సౌందర్య శోభల తోడ
అందాల బరిణయై ఆనందమును గూర్చు
కాశ్మీర దేశాన్ని ఓరాజా
నీవు
కశ్మలము జేశావు ఒయమరాజా.

అలహాబాద్ కాదు

అనువాదం
జి. వెంకట్రామయ్య

కథ

క్షామ వైరాగ్యం

"ఆరుద్ర"

ఈ కరవొచ్చిందగ్గర్నుంచీ, సుబ్బాయమ్మా, సుబ్బాయమ్మ కొడుకు వీరభద్రరావూ తెగ దైవభక్తిపరాయణులైపోయేరు. వీరభద్రరావుకి ఉపవాస వ్రతాల్లో నమ్మకం మెక్కువైంది. అతడు (తల్లి కల్పయే) దేవాలయాలకి పోకక్కర్లేదనీ, తీర్థయాత్రలు చెయ్యక్కర్లేదనీ తీవ్రంగా నమ్ముతూ తనువు నెట్టుకొస్తున్నాడు. ఏమంటే? ఆ పరమేశ్వరుడు భక్తుల హృదయాల్లోనే గుడి కట్టుకొంటాడట! సుబ్బాయమ్మ కూడా మనస్సులో ఆ పరాత్పరుడిని తలచుకొంటే చాలుగాని పూజలు, సంకీర్తనలు, ఏకాహాలు, సప్తాహాలు చెయ్యక్కర్లేదని విశ్వసించింది.

పూర్వపు రోజుల్లో సుబ్బాయమ్మ తన మొగుడు బతికి వున్నప్పుడు, పల్లెవేళ జ్ఞాపకాని కొచ్చేదు మూరాజు దేవతార్చన పెట్టెలోని విగ్రహాలనా, గంగిచెంబులని గుడ్డకు చింతపండు పెట్టి రెండురోజులకోసారి తోమేసి, వాటికి పదికొళ్ళ చెంపెట్టి పువ్వులు కోసి, పసిపెరుగు అక్షింతలు చేసి, అగ్గిగిన్నెడు మూనె పోసి దీపాలుపెట్టి మూడు పూటలా పూజ చేసేది.

గానీ ఈ కరువొచ్చింది మొదలు క్రమేణా క్రమేణా పూజని తగ్గించి, అవిడ చివరకి నామస్మరణలోని మహాత్మ్యాన్ని గుర్తించి పూజలని పూర్తిగా మానేసింది. హృదయకమలంలోనే ఆ జగన్నాటక సూత్రధారిని నిలిపి జ్ఞానపుష్పాలతో ప్రతిక్షణం పూజిస్తున్నావిడ. బియ్యపుగింజలు దబ్బిస్తావన్నా దొరకని ఈ రోజుల్లో చెంపెట్టి పువ్వులు కొనడంలో గాని, అక్షింతలు చెయ్యడంలోగానీ అర్థంలేదని గ్రహించింది. అలాగే పాపం పెరిగినట్లు ధరలు పెరుగుతున్న ఈ పాపిష్టికాలంలో పూటకి ఉగ్గుగిన్నెడు కతువునూనె వెళ్ళీ మూనె కార్చడం కూడా వృథా అని గుర్తించింది.

ఒంటి పూటలు, ఏకాదశి, కార్తీక సోమవారాలూ మొదలయిన ఉపవాస వ్రతాలు [illegible] కొడుకు ఇంత దీక్షగా ఎందుకు చేస్తున్నాడు అని యిరుగమ్మా, పొరుగాయనా [illegible] యినా ఇద్దరం ఒకనాటి రాత్రి కంటో [illegible] ఈశ్వరస్వామికవటి.... మొదలు [illegible] ఏకరవు పెడతారు. గానీ వినువరు [illegible] విన్నంత కన్నంత తెలిసివచ్చినంత [illegible] ఏవిటంటే,

ఓ నాడు వీరభద్రరావు బియ్యపుకొట్టు దగ్గరా సుబ్బాయమ్మ కిరసనాయిలు కొట్టు దగ్గరా మద్దినాళ్ళ రెండుమూడి వరిగాపుల పడి సాయంత్రం అయిదయినా ఒక గింజగాని, ఒక చుక్క గాని పుట్టించలేక ఇంటికి తిరిగొచ్చేరు. తల్లీ కొడుకూ కొంకుపడి [illegible] ఎగాదిగా చూసుకొన్నారు. ఇద్దరి మొహాల్లో మా కష్టిస్తే నెత్తురుచుక్క లేదు. గానీ కొడుక్కి మెరుపులాగ ఓ ఊహతట్టింది.

"అమ్మా యివాళ ఏం వ్వారమే" అని ప్రశ్నించేడు.

"సోమవారంరా నాయినా" అంది అవిడ.

"చూశావా, నేను సూర్యనవయునలు సేవ పుత్ర ఒంటిపూట ఉంటానని ఏడుకొండల వాడికి మొక్కుకొన్నాను. అది చెల్లింక లేదు. అందుకే గింజలు దొరకలేదు. కాబట్టి తప్పకుండా యివాళ ఒంటిపూట ఉండాలి" అని కొడుకు తల్లికి తన విధిని చెప్పాడు.

తల్లి కూడా "అవున్రా నాయినా నీకు ఉద్యోగం అవుతే ప్రతి వారం దీపారాధన చేస్తానని నేను మొక్కుకొన్నాను. మనం వాణ్ణి మరచిపోతే వాడు మన్ని క్షమిస్తాడా" అని తల్లి జ్ఞాపకం తెచ్చుకొంది.

ఇద్దరూ ఆ సాయంత్రమే మొక్కుబడి తీర్చుకొందామని నిశ్చయించేరు. వీరభద్రరావు దగ్గర చిల్లర లేదు. "అమ్మా నోటు మారిస్తే తప్పయిపోతుందిగదా ముడుపులోంచి చిల్లర తీసుకో కూడదా" అని ధర్మసందేహాన్ని వెలిబుచ్చేడు.

"అయ్యో తండ్రీ వాని పేరే పద్దికాసుల వాడు, ఇంకా ఆలోచన ఎందుకూ" అని తల్లి శాస్త్రప్రమాణాన్ని చూపించి.

ముడుపులోంచి చిల్లర తీసుకొని కొడుకు బజారుకి వెళ్ళి అరపెట్టి అంటిపళ్ళు, అర్ధణా పెట్టి రెండు కొబ్బరికాయ ముక్కలూ, కొని తెచ్చేడు. కొబ్బరికాయ కొనుక్కొని ఏ ధర విద్దూరంగా ఉంది. హారతికర్పూరం ఉండాలు కొనలేదు. మొక్కులో ఆ షరతు లేదు.

తల్లీ కొడుకు ఇద్దరూ స్నానంచేసి దేవుడి పటానికి తులసిదళాలతో (ఆ మహావిష్ణువుకి తులసి అంటే ఎంతో ప్రీతి) పూజ చేసి వడపప్పు, పానకం, కొబ్బరి, అరటి, నైవేద్యం పెట్టి ఒక ప్రమిదలు దీపారాధన చేశారు. అది దం వెలుతురున ప్రసాదం పుచ్చుకొని, ఆరాత్రల్లా ఆ దేవదేవుణ్ణి తలచుకొంటూ పడుకొన్నారు.

అనాటినుండీ తిరవనా [illegible] ప్రతి రాత్రి దీపారాధనా, బియ్యం [illegible] కొన్న ప్రతి రోజూ, అవసరమైతే ఒంటిపూటా లేదా ఉపోషం అంటున్నారు. కిట్టుపి పళ్ళు తల్లీ కొడుకూ పప్పుసరుకొక్క లున్నారు. అంటారు గాని వాళ్ల పరమపదానికి సోపానాలు కడుతున్నారు.

బెంగాలులో రెండవసారి ★ ★ ★

కరువు రాక్షసి తల ఎత్తింది

బియ్యం బస్తా రు. 90 లు

భవానీ సేన్

బెంగాల్‌లో 8 జిల్లాలలో మళ్ళీ కరువు ప్రారంభమయింది. నౌఖాలి, ఫరీద్‌పూర్, ఢాకా, టిప్పేరా, పాబ్నా, 24 పరగణాలు. ఈ జిల్లాలలో బియ్యం ధర మణుగు రు. 30 లకంటె హెచ్చుగా వుంది. కొన్ని గ్రామాలలో రు. 40 లు కూడా అమ్ముతోంది. మున్షిగంజ్, మదారిపూర్ తాలూకాలలో వ్యవసాయకూలీలు, చేతివృత్తులవారు ఆహారం లేక ఊళ్లు విడిచి వెళ్తున్నారు. నౌఖాలి జిల్లాలో మధ్యతరగతి కుటుంబాలు కూడా తిండిలేక పస్తులుంటున్నారు.

24 పరగణాలలో 1000 కి 20 మంది రోజుకు ఒక్కపూటే భోజనం చేస్తున్నారు. స్త్రీలు 1943 లో మాదిరిగా ఇళ్ళువిడిచి వెళ్ళిపోతున్నారు.

పై జిల్లాలలో ప్రారంభమైన కరువు త్వరలోనే తూర్పు బెంగాల్ అంతటా వ్యాపించే సూచనలున్నాయి. ఈపేడు ఒక్క బారిసాల్ జిల్లా తప్ప మిగతా తూర్పు బెంగాల్ జిల్లాలన్నీ కొరత ప్రాంతాలే.

తక్షణమే బయటినుంచి దిగుమతులు రావాలి

కాబట్టి, తూర్పు బెంగాల్ జిల్లాలకు తక్షణం బయటినుంచి ఆహార పదార్థాలు పంపకపోతే, అతి భయంకరమైన పరిస్థితులు ఏర్పడతాయి.

మే 31 వ తేదీన బెంగాల్ ప్రభుత్వ ఆహారశాఖ డైరెక్టరు జనరల్ ఎస్. కె. చటర్జీ యిలా ప్రకటించారు:

"ఈయేడు మొత్తం కొరత 7½ లక్షల టన్నులు మాత్రమే. ఇది ఏమంత పెద్ద కొరతకాదు. ఇప్పుడున్న బియ్యపు స్టాకులో తరుగు 100 కి 7 మాత్రమే. కాబట్టి, ప్రజలు కొంచెం పొదుపుగా తింటే గట్టెక్కగలం."

యదార్థాన్ని అధికారులు దాచిపెడుతున్నారు

కాని, బెంగాల్ అధికారవర్గం క్రింది యదార్థ విషయాలను దాచిపెడుతున్నారు.

(1) ఈనాడు బెంగాల్ ప్రభుత్వ స్వాధీనంలో 3½ లక్షల టన్నుల మాత్రమే ఉన్నాయి. 6 నెలలవరకు ప్రజలు బ్రతికుండాలంటే, మరో 3 లక్షల టన్నులు అవసరం. ఈ తరుగును పూడ్చకపోతే 60 లక్షల మంది తిండిలేక మాడవలసి వస్తుంది.

(2) బెంగాల్ ప్రభుత్వం గత నాలుగైదు నెలల్లో 3 1/2 లక్షల టన్నులు మాత్రమే ప్రొక్యూర్ చేయగలిగింది. సాధారణంగా రైతులు ఈ రోజుల్లోనే ధాన్యం ఎక్కువగా అమ్ముతారు. అందువల్ల, ప్రస్తుతం షాహుకార్ల దగ్గర, పెద్దవ్యాపారస్తులవద్ద ధాన్యం ఎక్కువగా ఉంది. దీని ప్రభుత్వం లొంగదీయలేకుండా ఉంది.

(3) ఈయేడు వర్షాలు అధికంగా కురవడంవల్ల శీతాకాలపు పంట దెబ్బ తిన్నది. అందువల్ల, ఈయేడు ఏర్పడ్డ తరుగుమ కొరత కాలంలో పూడ్చడం దుర్లభం.

ఆహారశాఖ డైరెక్టరు జనరల్ పై ప్రకటనను చేసిన వెంటనే, అకస్మాత్తుగా బియ్యం ధర పెరిగిపోయింది. ప్రజల మానసిక తత్వమే ఇందుకు కారణమని అతడు అన్నాడు కాని, యిది సరికాదు; సాధారణంగా బెంగాల్లో మే నెల ఆఖరురోజుల్లోనే రైతులు ఎక్కువగా ధాన్యం అమ్మివేసుకుంటారు. జూన్ నెల లగాయతు ధాన్యం వర్తకుల చేతుల్లో ఉంటుంది. మార్కెటుపై వీరు జూన్ నెలనుంచి పెత్తనం చేస్తారు. ఈయేడు శీతకాలపు పంట దెబ్బతిన్నదనే విషయం వీరికి తెలుసు. అందువల్ల, ఎక్కువధర వచ్చేవరకు అమ్మకుండా, బిగించుకు కూచున్నారు.

లీగ్ మంత్రివర్గంకూడా, ధైర్యంతో యదార్థ పరిస్థితిని గమనించడం మానేసి, కఠినమైన చర్య తీసుకోకుండా, విరంకుశాధికారుల పాటకు వంతపాడుతోంది.

ప్రభుత్వ లెక్కలు బయటపెటడం మంచిదికాదట

జూన్ 8వ తేదీని "స్టేట్స్‌మన్" పత్రికలో క్రింది వార్త ప్రచురింపబడింది:

"నిన్నటి రోజున స్టేట్స్‌మన్ పత్రిక విలేఖరి సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఖాన్ అబ్దుల్ గోఫ్రాన్‌తోను, ఆహారశాఖ డైరెక్టర్ జనరల్ ఎస్. కె. చటర్జీతోను, ఇంటర్వ్యూ చేశారు. రాష్ట్రమందలి కొరత జిల్లాలలో బియ్యం ఎంతెంత ధరకు అమ్ముతున్నాయో తెలియజేయడానికి, ప్రభుత్వం ఎందుకు లెక్కలు ప్రకటించకూడదు—అని అడగ్గా, అలా ప్రకటించడం ప్రజా శ్రేయస్సుకు భంగం అని, మంచిదికాదని, వారు చెప్పారు."

లీగు మంత్రివర్గం ఎట్టిప్లాను వేయలేదు

నిరంకుశాధికారులు యదార్థ పరిస్థితిని తెలియజేసే లెక్కలు ప్రకటించకపోవడానికి కారణం, వారం రోజుల క్రితమే కరువు ప్రమాదం లేదనేశారు. ఇప్పుడు కరువు వ్యాపిస్తోందని, తెలియజేస్తే ప్రజలు వెక్కిరిస్తారేమోనని భయం. అధికారుల అడుగుజాడల్లో లీగ్ మంత్రివర్గం కూడ నడవడానికి కారణం, ఆహార పదార్థాల విషయంలో కామెట్టి ప్లానూ ఇంతవరకు తయారుచేయకుండా నిర్లక్ష్యంగా ఉండడం.

జూన్ 2వ తేదీని బెంగాల్ ప్రధాని సుహ్రావర్ది చంద్‌పూర్‌లో (టిప్పేరా జిల్లా) ఉపన్యసిస్తూ, అకస్మాత్తుగా ధరలు పెరిగినందుకు ఆశ్చర్యం ప్రకటించారు. కాని, ఏమీ భయపడనవసరం లేదని ఆత్మసంతృప్తిని వెల్లడించారు. బియ్యం మార్కెట్లో లేకుండా పోవడానికి క్రింది కారణాలు ఉదహరించారు:

"మొదటి విషయం: వర్తకులు బియ్యం అమ్మడం మానివేశారు. రెండవ విషయం: ప్రజలు భీతావహంతో, అవసరమైన వాటికంటె ఎక్కువ బియ్యం నిల్వచేసుకుంటున్నారు. మూడవ కారణం: స్టాకులు నిల్వచేసుకున్నవారు ముందుముందు ఎక్కువ ధరలు లభిస్తాయనే ఆశతో, అమ్మకుండా నిల్వచేసుకుంటున్నారు."

దీనిఅర్థం, బెంగాల్ ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంటు శాఖ ఏమీ చేయడంలేదని ఋజువౌతుంది. అనుకున్నంత వరకు ప్రొక్యూర్ కాలేదన్నమాట. అసలు సుహ్రావర్ది ప్రభుత్వ ప్లానును తెలియజేయలేదు కారణం, ఎట్టి ప్లాను ప్రభుత్వానికి లేకపోవడమే.

బెంగాల్ రాష్ట్రంలో అన్ని రేషన్ డిపోలకు నెలకు 30 వేల టన్నుల బియ్యం కావాలి. కాని ఈరోజున 3 లక్షల 25 వేల టన్నులు మాత్రమే ప్రభుత్వ స్వాధీనంలో ఉన్నాయి.

వెంటనే గవర్నమెంటు స్టాకులు విడుదలచేయాలి

వెంటనే, బెంగాల్ ప్రభుత్వం తనవద్దనున్న స్టాకుల్లో 1½ లక్షల టన్నులు కొరత ప్రాంతాలకు పంపడం అవసరం. అలా చేస్తేనే నిల్వవ్యాపారస్తులు తమవద్దనున్న సరుకు మార్కెట్లో పెడతారు. కాని ప్రభుత్వం అదనపు స్టాకులు పంపడంమాట అటుంచి, మామూలుగా పంపవలసిన వాటికికూడా పంపడం లేదు, గవర్నమెంటు డిపోలలో అంతకంతకు ఎక్కువ ఆహారధాన్యాలు నిల్వ చేస్తోంది.

డైరెక్టర్ జనరల్ చటర్జీ ఈ మధ్య జిల్లా కలెక్టర్లందరికి ఒక రహస్య సర్క్యులర్ పంపించారు. అందులో, సాధ్యమైనంత ఆహారపదార్థాలు ఎక్కువగా గవర్నమెంటు డిపోలలో నిల్వచేయవలసిందని ఆజ్ఞాపించారు. ఇందుకు ఆయన చెప్పిన కారణం ఏమిటి? కొరత ప్రాంతాలకు సప్లయి చేయడం కంటె గవర్నమెంటు డిపోలలో నిల్వచేస్తేనే, ప్రజల భీతావహం తగ్గుతుందట; ధైర్యం కలుగుతుందట।

ప్రస్తుత పరిస్థితి ఏమంటే: బెంగాల్ ప్రభుత్వంవద్ద 3¼ లక్షల టన్నులే ఇప్పుడున్నాయి. ఈ ధాన్యాన్ని కొరతప్రాంతాలకు పంపితే, హాహాకారం అవుతుంది. వచ్చే 6 నెలల్లో 60 లక్షల మంది ప్రాణాలు నిలపాలంటే, మరో 3 లక్షల టన్నులైనా ఉండాలి. అందువల్ల ప్రభుత్వంవద్ద ఇప్పుడున్న స్టాకు కరువు నివారణకు ఏ విధంగాను సరిపోదు.

సకాలంలో ప్రొక్యూర్‌మెంటు జరగలేదు

అనేక జిల్లాలనుంచి వచ్చిన రిపోర్టులు చూస్తే, ఈయేడు అధికవర్షాలవల్ల శీతకాల పంట బాగా దెబ్బతిన్నది. ధాన్యం ప్రొక్యూర్ చేసే సమయం దాటిపోయింది. 3½ లక్షల టన్నులు మాత్రమే ప్రభుత్వ ఏజంట్లు కొనగలిగారు. మిగతా సరుకు దొంగమార్కెట్లోకి పోయింది. ఇలా దొంగమార్కెట్లోకి పోయిన ప్రతిటన్ను బియ్యానికి 15 ప్రాణాలు ఆహుతి అవుతాయన్నమాట.

కొబట్టి, తక్షణం కొరతప్రాంతాలకు బియ్యం పంపడం అవసరం. నిల్వవ్యాపారస్తులవద్ద, జమీందార్లవద్ద, మిల్లుయజమానుల వద్ద ఉన్న రహస్యస్టాకులను స్వాధీనం చేసుకోడానికి ప్రభుత్వం ఒక ఆర్డినెన్సు జారీ చేయాలి.

ఇలా చేయకపోతే, నిల్వవ్యాపారస్తుల పెత్తనం నిరాటంకంగా కొనసాగుతుంది. ఒక్క గింజ కూడా మార్కెట్లో దొరకదు. బెంగాల్ రాష్ట్రమంతటా 1943లో వచ్చిన కరువులాంటిదే మళ్ళీ వస్తుంది.

రాష్ట్రంలోనున్న కరువు నివారణ కమిటీలన్నీ పై పరిస్థితిని గమనించి, తక్షణ కార్యాచరణకు పూనుకోవాలి. వాటికి ప్రభుత్వం సర్వవిధాల తోడ్పడవలసి యుంది. మొట్టమొదట వివిధ జిల్లాలలోని కొరతప్రాంతాలకు సరుకు సప్లయిచేయాలి. లేకపోతే, వేలకొద్దీ ప్రజలు గ్రామాలు విడిచిపెట్టవలసివస్తుంది.

(మిగతా 8 వ కాలంలో)

రాష్ట్ర రైతు[illegible] వీరాళాల[illegible]

సోదరులారా!

ఆంధ్రదేశమందలి రైత్వారీ, జమీందారీ, ఈనాం ఏజన్సీ ప్రాంతమందలి రైతాంగముయొక్క కష్టముల నివారణ కొరకూ, హక్కుల సముపార్జనకొరకూ 1928 లో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం ఏర్పడింది. అప్పటినుండి అనేక ఉద్యమాలను నడిపి కొన్ని ప్రధానమగు హక్కులను సంపాదించటం జరిగింది. ఆంధ్ర రైతాంగం ఎల్లప్పుడూ సంఘమునకు సర్వవిధాలా తోడ్పడుతూ బలియమగు రాష్ట్రవ్యాపిత వుద్యమమును నిర్మించుటకు కృషిచేశారు.

ఈనాడు రైతువుద్యమం బ్రహ్మాండమగు మార్పులు జరిగే సంధ్యాకాలంలో వున్నది. ఇంతవరకూ రైతాంగమును పీల్చి పిప్పిజేస్తూ వ్యవసాయ క్షీణతకు కారణములైన జమీందారీ మున్నగు భూస్వామ్య పద్ధతులను, పన్నుల విధానములను, వడ్డీ వ్యాపార పద్ధతులను మార్కెటింగు విధానములను అంతమొందించి కళకాంతులతో విరాజిల్లే గ్రామ సీమలను సృష్టించవలసిన బాధ్యత యీ వుద్యమంపై బడింది. ఇందుకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం రైతాంగముయొక్క ఆయుధంగా పెంపొందించవలసి యున్నది. ఆంధ్ర రైతాంగం ఇందుకు పూర్తిగా సహాయం యీయగలదని ఆశించుచున్నాము.

ఇంతవరకూ ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమునకు రైతాంగం విరివిగా చందాలను విరాళాలను ఇచ్చి, పోషిస్తూ వస్తున్నది. గత 4 సంవత్సరములలోనే రైతుసంఘ నిత్య వ్యవహార నిర్వహణకేమి, మహాసభల జరుపుటకేమి రు. 1,00,000 లకు పైగా వసూలు కాబడింది. ఇందువల్ల చరిత్రాత్మకమగు బెజవాడ రైతుమహాసభను జరుపుటకేమి కరువునివారణకై రాయలసీమ, ఉత్తర సర్కారుజిల్లాలకు వాలంటీర్లను పంపుటకేమి. నూతన ప్రదేశాలలో రైతువుద్యమమును పెంపొందించుటకై అర్గనైజర్లను పంపుటకేమి, కృష్ణాకాల్వల మరమ్మతులకేమి, పక్కర్లకు [illegible] గొనగుటకై పాఠశాలలు నడుపుటకేమి, అనేక సమస్యలపై ఉత్తమ గ్రంథములను ప్రచురించుటకేమి, రాష్ట్ర ఉద్యమము నంతటినీ కేంద్రీకరించి నడుపు రాష్ట్ర ఆఫీసును నిర్వహించుటకేమి ఈ విరాళములు వినియోగింపబడినవి. [illegible] 4 సంవత్సరాలలోనూ యీ కృషిమూలంగా ఆంధ్ర రైతువుద్యమం ముందుకు పోయిందని చెప్పుటకు సందేహించ నవసరంలేదు.

కాని రాష్ట్ర రైతుసంఘంయొక్క కర్తవ్యాలు ఎన్నో రెట్లు హెచ్చిన తరుణంలో రాష్ట్ర సంఘంగాని, జిల్లాతాలూకా సంఘాలుగాని అతి తీవ్రమగు ఆర్థిక పరిస్థితిలో పడినవి. నేడు రాష్ట్ర సంఘం [illegible] ఒక్క దమ్మిడీ లేదు. జిల్లా, తాలూకా రైతుసంఘాలు అప్పులలో మునిగివున్నవి. అందుచేత రైతుసంఘాలు సజీవంగా చురుకుగా పని చేయాలంటే ఈ ఆర్థిక దుస్థితినుండి బైటపడాలి.

రాష్ట్ర సంఘమునకు ఎంతో క్లుప్తంగా [illegible] వేస్తేనే నెల 1 కి రు 500 లు బడ్జెటు ఖర్చువున్నది. ఉద్యమం వృద్ధి పొందుచున్నకొలదీ ఈ ఖర్చులు పెరగ[illegible]. కాబట్టి ఉద్యమాభిమానులను [illegible] రైతుసంఘ సేవకులకూ రాష్ట్ర రైతుసంఘమునకు విరివిగా విరాళము[illegible] పంపగోర్తాము. వెంటనే ప్రతి [illegible] రైతుసంఘము ఒక్కొక్కటి [illegible] 10 లు చొప్పున వసూలుచేసి 15-7-46 [illegible] రాష్ట్ర ఆఫీసునకు పంపవలసినదిగా [illegible]రుచున్నాము. అభిమానులు కూడా [illegible]మయని ఎంచక విరాళములను సాధ్య[illegible]మైనంతవరకూ పై తేదీలోగా రాష్ట్ర ఆఫీసునకు పంప విజ్ఞప్తి చేస్తున్నాము. ఈవిధంగా వచ్చిన సొమ్ముతో శాశ్వతంగా సంఘ నిర్వహణను సాగించ[illegible] ప్రతి రైతుసంఘ సేవకుడూ రైతువుద్యమంయెడ ఇది తన బాధ్యతగా గుర్తింప హెచ్చరించుచున్నాము.

ముక్కామల నాగభూషణం అధ్యక్షుడు

[illegible]పందూరి ప్రసాదరావు (ప్రధానకార్యదర్శి)

(ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.)

వైజాగ్ హార్బరు, పొగాకు కార్మికు[illegible]

● వైజాగ్ హార్బర్ యజమాను[illegible] సమ్మె చేస్తున్న 2 వేల మంది కార్మికులు [illegible]లోకి వెళ్ళుతున్నారు.

● చిలకలూరిపేటలో ఈనెల 10 [illegible] పొగాకు కార్మికులు జయించారు. వారి[illegible]

[ఈ సంచికలోనే 11 వ పేజీలో [illegible] వ్యాసాలు ప్రకటించ బడ్డాయి. ఈ వారం [illegible] ఈ విషయం పాఠకులు గుర్తించాలి. కొదువ[illegible] ప్రకటిస్తాము. —సం]

చిలకలూరిపేట [illegible]ల విజయాలు

[illegible]లు దిగివచ్చారు. మే 15 వ తేదీనుంచి [illegible] సమ్మె ముగించి 27 వ తేదీనుండి పని [illegible]

[illegible] తేదీనుంచి సమ్మెచేస్తున్న 500 మంది [illegible]ర్కెటులను యజమాను అంగీకరించారు. [illegible] రెండు సమ్మెలు ఇంకా సాగుతున్నట్లు [illegible] వచ్చేసరికి అవి అప్పు అయిపోయాయి. [illegible]మ. సమ్మె పరిష్కార వివరాలు రేపు [illegible]

★ ★ ★ రాయలసీమ జిల్లాలలో

పశువుల దారుణ మరణాలు

గడ్డిసప్లయి చాలడంలేదు

వావిలాల గోపాలకృష్ణయ్య

రాయలసీమలో కరువుతాండవమాడుతోంది. తిండి గింజలకోసం ప్రజలు బాధపడుతుంటె మేతలేక పశువులు ఘోషపెడుతున్నాయి. బళ్ళారిజిల్లా రాయదుర్గం, అనంతపూర్ జిల్లా ధర్మవరం, కల్యాణదుర్గం, మైసూరు సంస్థానంలో పావుగడ, బెళ్ళంకి తాలూకాల్లో పశువుల స్థితి దీనాతి దీనమైపోయింది.

పశువులకు మేతదొరక్క కలబంద జాల్వి ఆకులు, ఈత ఆకులు, వేపమండలు — ఏది దొరికితే అది మేపుతున్నారు. మేతలేక పశువులు చల్లకప్పువేసి, శరీరమంతా నల్లసేమతో నిండిపోయింది. కండరాలు ఎండి, ఎముకల గూడులతో నిల్వలేక పడిపోతున్నాయి. ఎముకల నమిలే ఆకలి భరించలేక మన్నుతినేస్తున్నవి. గాటకట్టిన పశువులు గాటనే, నడుస్తున్న పశువులునడుస్తూనే పడిపోతున్నవి. ఎత్తు పడుతున్నవి. కంటనీరు కార్చి, కార్చి తలవాల్చి ప్రాణాలు విడుస్తున్నవి. ఈ పశుఘోష చూడలేక అయినకాడికి రైతులు తెగనమ్మి వేస్తున్నారు. మేపలేక కొనేవారుకూడ కరువయ్యారు. ఈదుర్భర పరిస్థితుల్లో అనేక గ్రామాల్లో పశువులు విపరీతంగా చచ్చిపోతున్నవి

పశుమరణం

గ్రామం.	అసలు పశువులు.	మరణం.
ములకవీడు	1000	300
కుందుర్పి	3000	500
తూంగుంట	2000	200
బసరవల్లి	360	30
శివగల్లు	2000	200
జమమూదొడ్డి	3000	400
కంబదూరు	4000	560
మారిమడుగు	4000	200
రామగిరి	300	50
(గొర్రెలు	2000	500
నసనకోట	600	100
ముత్తవకుంట్ల	200	100
దంగంపల్లి	260	20
గాదికుంట	250	20
(గొర్రెలు)	1000	150
ఎగువపల్లి	200	20
శివపురం	2000	200
మద్దుల చెరువు	3000	500
వేపకుంట	2000	300
	31050	4280

పశువుల్ని తోలేస్తున్నారు

ధర్మవరం ఫిర్కానుంచి మేపలేక గొర్రెల్ని పెనుగొండ తాలూకాకు తోలిపెడుతున్నారు. మారిమడుగు, దిన్నెమాదినపల్లె, తిప్పేపల్లి, పాళ్యం, రాళ్ళ అనంతపురం, గూళ్యం, పాతూరు, కర్తనపల్లి, ఎమముల చిన్నంపల్లి, తిమ్మసముద్రం, ముద్దనాయనపల్లి, బట్టువారిపల్లె మున్నగు గ్రామాల్లో వెయ్యి పశువుల్ని జరుట్లరాంపురం అడవులకు తోలారు. అడవుల్లోకి వెళ్ళాక, చొప్పవాపు రోగం తగిలింది. ఈ రోగ లక్షణమేమిటంటే ముందు తొంది (జబ్బ) వాస్తుంది. తర్వాత క్రమంగా కాలంతా వాస్తుంది. అంతటితో దెబ్బతిని, ప్రాణి చచ్చిపోతుంది. ఈ వ్యాధి రామసాగరంలో బాగా వుంది. అంచేత పోషించుకు వచ్చిన పశువుల్లో నాల్గువంతులు చచ్చిపోయాయి.

మైసూరు సంస్థానంలోని బెళ్ళంకి పావుగడ తాలూకాల్లోకూడ పశువుల్ని మేపలేక వరాయి ప్రాంతాలకు తోలిపెడుతున్నారు. బావుల్లో నీరులేక, జనానికి తిండిలేక అనేక బాధలు పడుతున్నారు.

గడ్డి డిపోలు

మేతకై ప్రభుత్వం అక్కడక్కడా గడ్డి డిపోలు పెట్టింది. 144 పౌనుల గడ్డి కట్ట ఆయా కేంద్రాలకు చేరడానికి రు. 4-8-0 మంది రు. 5 ల వరకు అవుతుంది. ఈకట్ట ఒక పశువుకు ఒక వారానికి సరిపోతుంది. రైతులకు కట్ట 18 రూపాయి చొప్పున అమ్ముతున్నారు. ఇంతవరకు యీ డిపోలు తాలూకా కేంద్రాల్లోనే వున్నవి. ఒక్క బెలుగుప్ప గ్రామంలోమాత్రం వేరే డిపోవుంది. డిపోకు రోజుకు 20 కట్టలు వస్తవి, ధాన్యం వస్తయికి, గడ్డి వస్తయికి ఒక లారినికూడ ఏర్పాటు చేశారు. బాగావేస్తే లారికి 18 కట్టలు వేస్తున్నారు. తాడిపత్రి, గుత్తి కేంద్రాల్లో అనవసరంగా నిల్వచేసిన గడ్డిని, తడిసిపోయింతర్వాత యిప్పుడు కల్యాణదుర్గానికి బండ్లమీద పంపుతున్నారు. మైదుకు కట్ట 15 అణా ధరగ యిస్తున్నారు. బండికి 18 కట్టలు వేస్తున్నారు.

ఈ వచ్చేగడ్డి తృప్తిగా చాలటంలేదు. రైతులమీద గడ్డి సప్లయి చేయకపోతే యీ అవస్థ తప్పదు. అందుకని రైతులమీద తెప్పించాలి. క్రిందటి నెలలో గవర్నరు వచ్చినపుడు, ఈనెలలో మంత్రులు వచ్చినపుడు పుష్కలంగా గడ్డిని, ధాన్యాన్ని నిల్వచేసిన ఒక ప్రదర్శనం చేశారు.

ఈ తంతుచూచి అక్కడి ప్రజలు "వారానికొకసారి పెద్దఉద్యోగులు ఎవరన్నా వస్తే బాగుండు దేవరా" అనుకొంటున్నారు.

డిపోలనుండి గడ్డితెచ్చుకోటంలో రైతుల యిబ్బందులు

డిపోలు తాలూకా కేంద్రాల్లో ఉంటంవల్ల పాతికేసిమైళ్ళనుండికూడ గడ్డికోసం రావాల్సి వస్తోంది. కల్యాణదుర్గానికి మలయనూరు 26 మైళ్ళు, ములకవీడు 22 మైళ్ళు, కుందుర్పి 20 మైళ్ళు దూరం వున్నాయి. ఇదివరలో వలానా ఫిర్కాకు వలానా వారం నాడిస్తామనే పద్ధతి ఉండేది. ఇప్పుడదిలేదు. అంచేత ఏ రోజు లభిస్తుందో తెలియదు. తీరా బండి కట్టుకొని యింతదూరమువస్తే దొరుకుతుందనే నమ్మకంలేదు. అసలే అందుకని మేతలేని ఎద్లను కట్టుకొని యింతదూరం రావటానికి వుసూరు మనిపించి, ఎవరన్నా ముందుగావచ్చి మూడురోజులు మకాంపెట్టి, గడ్డికొని, దాచి ఇంటికెళ్ళి బండి తోలుకొస్తున్నారు. వారం వారం యీ బాధలు పడలేక రైతులు హోష పెడుతున్నారు. వీదంస్థితి మరీ అధ్వాన్నంగావుంది.

గడ్డి పంపకం స్థితికూడ దారుణంగావుంది. నోరుంటే విన్నటివాడు యివ్వాళకూడ తీసుకుపోతున్నాడు. ఒక గ్రామంలో అయిదు కుటుంబాలకుగాను 30 పశువులకు రెండు కట్టలు యివ్వటం చూచాము. అంచేత కనీసం ఫిర్కాకొక డిపో ఏర్పాటుచేసి విరివిగా గడ్డి సప్లయిచేయాలి.

ప్రభుత్వానికి సూచనలు

పశువులు చచ్చిపడితే వ్యవసాయం దెబ్బతింటుంది. ఆర్థిక జీవనమే తల్లక్రిందులౌతుంది. ఏమాత్రమూ ఆలస్యం చేయకుండా ప్రభుత్వం యీ క్రింది పనులు చేయాలి.

(1) ప్రతి ఫిర్కా కేంద్రంలోనూ గడ్డి డిపోలు పెట్టాలి.

(2) పశువుల రెల్వే టికెట్ కార్డులు యివ్వాలి.

(3) పశువ్యాధుల నిర్మూలనకు ఏర్పాట్లు చేయాలి.

(4) మేతవున్న పోరంబోకులో పశువుల్ని మేపుకోనివ్వాలి.

(5) వీటివసతులు ఏర్పర్చాలి.

కమ్యూనిస్టు సూచనలు

(మూడవ కాలం తరువాయి)

బెంగాలు శాసనసభలోని కమ్యూనిస్టు సభ్యులు జ్యోతిబాసు, రతన్‌లాల్ బ్రాహ్మణ్, రూప నారాయణరాయ్‌గారలు బెంగాల్ మంత్రులకు, క్షామన్నిగూర్చి ఈ క్రింది నివేదికను సమర్పించారు:

"మూడేళ్ళ క్రిందట దారుణ క్షామం మనలను బాధించింది. అప్పుడె మరొక క్షామం మనం సెదుర్కొంటున్నది.

"ధరలు పెరిగిపోయ్యాయి. బియ్యం దొరకడంలేదు. ఆకలి తాళలేక ఎందరో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ప్రజలు ఊళ్ళు విడిచి పోతున్నారు. ఇవన్నీ రానున్న విషాద పరిస్థితిని సూచిస్తున్నవి. బెంగాలు తరుగు ప్రాంతాలన్నిటా (ఇదివరకే) వచ్చిందని స్పష్టపడుతున్నది. తూర్పు జిల్లాలలో పరిస్థితి ఇప్పటికే చాలా విషమించింది, 1943 కన్నా పెద్ద కరువు వస్తుందని స్పష్టమవుతూనే ఉన్నది.

"1943 లో 6 లక్షల టన్నులు మాత్రమే ఆహారంలోటు. ఇప్పుడంతకన్నా మూడు రెట్లు ఎక్కువ లోటు వున్నది.

"నిరంకుశాధికారవర్గం ఏమీ మారడంలేదు. క్షామవివారణ కమిటీ సంపాదించిన పాటే వరేదు. లీగు మంత్రివర్గం వచ్చింది కాని ప్రత్యేక ఆహార విధాన మవలంబించడం లేదు. ఇప్పటికైనా మంత్రివర్గం ప్రయత్నిస్తే తీవ్ర క్షామం రాకుండా చూడవచ్చును.

(1) అధికారులలో లంచగొండితనాన్ని, అసమర్థతను తొలగించాలి. (2) అంగాహాగుండి అన్నపంతృప్తిని నడిపి, క్షామముందని గుర్తించాలి. (3) అన్ని రాజకీయపక్షాలతో, కిసాన్ సభతో, ప్రజాసంస్థలతో సహకరించాలి.

"క్షామ నివారణకు మే మీ క్రింది సూచనలిస్తున్నాము. ప్రభుత్వం 11,40,000 టన్నుల ధాన్యాన్ని సేకరించాలి. నిర్బంధ ధాన్యసేకరణే ఇందుకుమార్గం. ధాన్యాన్ని ఇతరులు కొనకుండా ప్రభుత్వం మాత్రమే ధాన్యసేకరణ చెయ్యాలి.

"ప్రజాసహకారం యిందులో ముఖ్యంగా కావాలి. ఇందుకు రాష్ట్ర ఆహార సమితి అనదికారులతో ఏర్పరచాలి. ప్రతి గ్రామంలోనూ సమోజన పోటీలతో ఆహార కమిటీలు ఏర్పరచాలి, అందులో అధికారుల జోక్యం ఉంట కూడదు.

"మంత్రివర్గం ప్రజల కనుకూలమైన ఆహార విధానమవలంబించాలి. ప్రజల అనుమతితో ఒక అవసర శాసనం చేయాలి. అన్ని పార్టీల సహకారాన్ని కోరాలి. అప్పుడే క్షామపిశాచిబారినుండి బెంగాలును రక్షించగలదు."

200 మంది 1000 మంది కార్మికులతోపని చేయించుకొనే యజమానులు ప్రభుత్వ ఏజంట్ల ద్వారానే ధాన్యంకొనాలని ఉన్న పాత ఉత్తర్వును రద్దుచేస్తూ బెంగాలు ప్రభుత్వం మొన్న కొక ప్రకటన చేసింది.

నీవు చూసిన అలహాబాద్ కాదు

(7 వ పేజీ తరువాయి)

ఈపాడు మత ద్వేషాలకు 'ఏలనాను ఈలో' ఏ ఛాందసులో గురైతే నేనంత ఆశ్చర్య పడేవాణ్ణిగాను. నాగరికులం సంస్కార ప్రియులం అని విర్రవీగే మహామహులంతా యీ పవిత్రమార్గాన్నే త్రొక్కారు.

ఉమా! నేడిక్కడ నిశ్చయిన మత విద్వేషం చలామణి ఔతూంది. ఈ వికృష్ట వాతావరణాన్ని నీవుగనుక చూచేట్లయితే - ఆ పవిత్రదినం .... వేల కొలది హిందూ - మహమ్మదీయ అన్నా తురులు భుజం - భుజం కలిపి చేసినటు వంటి ఆ బ్రహ్మాండమైన ప్రదర్శనాలు నీవు వూహించుకోలేవేమో ననుకుంటా. ఆ పర్వదినాన్ని స్మరించుకుంటే - ఇప్పటికీ నా శరీరం పులకరించుతూంది. ఎవరో హృదయాన్ని బలవంతంగా పూపినట్టు వుంటుంది. అది ఒక అదుత్భుమైన సంఘటన - ఎటుచూచినా మైళ్ళ తరబడి ప్రజావెల్లవ పుప్పొంగింది. కాంగ్రెసు - లీగు - కమ్యూనిస్టు జండాలు రెపరెపలాడుతూ ఐక్య తా సందేశాన్ని దేశం నాల్గు మూలలకు పంపించాయి. ఆ అపూర్వ సన్నివేశాన్ని చూచిన ప్రతివాడు స్వాతంత్ర్య భానూదయిం ఐందని గాఢంగా విశ్వసించాను.

ఆ ఐక్య ప్రదర్శనాలు - ఆ త్రివేణీ సంగమం. హృదయాల్లో పేరుకుని గడ్డకట్టుకొని యున్న మాలిన్యాన్ని తుడిచేసింది. ఆ పవిత్ర దినం మరుపురాకుండా ఇప్పటికీజాన్ సెన్ గంజ్ చౌక్‌లో మూడుజండాలు రెపరెపలాడుతున్నాయి.

కాని నేడు ఆ పరిస్థితులన్నీ తారుమారైపోయాయి. వాటితోపాటు మనుష్యులు గూడా పూర్తిగా మారిపోయారు. ఆ రోజున ఏచేయితే తోటి సోదరుని జండాను గట్టిగా పుచ్చుకొని ఆకాశానికి అందించాలని తహతహలాడిందో నేడు ఆ చేతితోనే సానపెట్టిన కత్తి ......

ఉమా! నీకు జ్ఞాపకం వుందో లేదో మొన్నీమధ్య అరేబియా సముద్రంలో గూడా మానవరక్తం ప్రవహించింది. ఈనాడు అలహాబాద్‌లో పారిన రక్తం లాంటిది గాదు అది. స్వాతంత్ర్య సమరంలో ప్రాణదానం చేసిన వీరయోధుల పవిత్ర రక్తం అది.

చిందించటానికి ఉభయులూ రక్తాన్ని చిందించారు. కాని ఆ రక్తం దావిన సంకెళ్ళను కొంచెం కొంచెంగా సడలించి స్వాతంత్ర్య పథాన్ని సుగమం చేస్తే - ఈ రక్తం సోదరుడు. సోదరుని మధ్య చిచ్చుపెట్టింది.

ఈ రెండు సంఘటనల్లోనూ శవాలు గుట్టలు గుట్టలుగా పడ్డాయి. కాని.... అక్కడ పడిన ప్రతి శవం గూడా స్వాతంత్ర్యభానూదయచ్చాయల్ని వేగియమానం చేసివేస్తే - ఇక్కడ పడిన ప్రతి శవం దాస్యాంధకారాన్ని మరీ మరీ గాఢం చేసివేసింది.........

[అవయుగ మంచి]

భారత సంస్థానాలలో విప్లవ జ్వాలలు

సంస్థానాధీశ్వరుల రాక్షస పరిపాలన

కాశ్మీరు, నైజాం ప్రజా ఉద్యమాలు

ఈ రోజుల్లో ప్రజలను పీడించేవారికి, అభివృద్ధిని నిరోధించేవారికి ముప్పుతెచ్చే పరిస్థితులు ప్రపంచమంతటా ఏర్పడుతున్నాయి. ప్రజలు మేలుకొంటున్నారు. ప్రజల శత్రువులైన జమీందార్లు పెట్టుబడిదార్లతోపాటు కిరీటాధి పతులకుకూడా ప్రమాదం తటస్థిస్తోంది. ఇంతకు పూర్వమే కొన్ని కిరీటాలు క్రింద పడ్డాయి. కొద్దిరోజుల క్రితం అల్బేనియా యుగోస్లావియా దేశాల ప్రజలు రాజాగార్లను వెడలకొట్టారు. మొన్న మొన్ననే ఇటలీ రాజాగారు పలాయన మంత్రం పఠించారు; గ్రీసు, రుమేనియా దేశాల రాజులు ఎప్పుడు దిగిపోవలసి వస్తుందో అని. దిన దిన గండంగా కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

భారత సంస్థానాల్లో విప్లవ జ్వాలలు

కాని ప్రపంచ ప్రజలతోపాటు భారత ప్రజలలో విప్లవచైతన్యం కలుగుతోంది. సంస్థాన ప్రజలు నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అందుకోసం పనవేటుగా ప్రాణ అర్పించడానికి సైతం సిద్ధపడుతున్నారు. ఈమధ్య కాశ్మీరంలో జరిగిన సంఘటనలు యీ సత్యాన్ని రుజువు చేస్తున్నాయి. లక్షలాది కాశ్మీర ప్రజలు మహారాజా రాక్షస పరిపాలనను ఎదుర్కొని తమ హక్కులకోసం, ప్రజాస్వామిక ప్రభుత్వంకోసం పోరాడుతున్నారు. ఇదే విధంగా భారతదేశంలోని అనువందల సంస్థానాలలోనూ విప్లవజ్వాలలు రగులుకొంటున్నాయి. సంస్థాన ప్రజలు తమ్ము పీడిస్తున్న అమానుషపరిపాలనను అంతం చెయ్యడానికి దీక్ష వహించారు.

కాంగ్రెసు పరిపాలనలోని రాష్ట్రంలోనే

"కాశ్మీర కేసరి" అని ప్రజలు భక్తి భావంతో గౌరవించే షేక్ అబ్దుల్లాను అరెస్టు చేసిన తరువాత కాశ్మీరంలో ప్రవేశించిన పండిత నెహ్రూను నిరంకుశాధికారులు అరెస్టు చేశారు. దేశమంతటా బ్రహ్మాండమైన ఆందోళన జరిగింది. మన రాష్ట్రంలో యీ అరెస్టును ఖండిస్తూ ఆందోళన చేసిన ప్రజానాయకులు అరెస్టు చేయబడ్డారు. కాల్పులకు గురియై వీధులలో నలుగురు మరణించారు. కాని విచారించవలసిందేమంటే కాంగ్రెసు మంత్రివర్గం పరిపాలనలో వున్న మద్రాసు రాష్ట్రంలోనే ఒక కాంగ్రెసు నాయకుని అరెస్టుకు సానుభూతిగా ఆందోళన జరిపిన దేశభక్తులపై యీ అత్యాచారాలు జరగడం!!

కాశ్మీరంలో జూన్ 20 వ తేదీని నెహ్రూ అరెస్టు వరకు 104 కాశ్మీర దేశభక్తులు అరెస్టు చేయబడ్డారు.

సంస్థానాధికారుల రాక్షస చర్యలు

"కాశ్మీర కేసరి" షేక్ అబ్దుల్లా విచారణ ప్రారంభమైన మర్నాడు జూన్ 12 వ తేదీన మిలిటరీ వాళ్లు దేశభక్తుల యిళ్ళు సోదాలు చెయడం ప్రారంభించారు. రెండువందల యిళ్లు సోదా చెయ్యబడ్డాయి. ఇళ్ళలోదూరి స్త్రీలనుకూడా విడువకుండా పరీక్షచేశారు. పిల్లలతోపాటు యిళ్ళలోవున్న వారందర్నీ బాధించేరు.

కాని కాశ్మీరలో యీ విప్లవోద్యమాన్ని ఎవరు నడుపుతూవున్నారో వారికి తెలియదు. బహిరంగ ప్రదేశాలలో వేలాదిగా అంటించబడ్డ స్వాతంత్ర్య ప్రచార పత్రాలు యెక్కడినుంచి వస్తున్నాయో వారికి అర్థంకావడం లేదు.

అనేక తెలియని జాతీయ మహోపకనాయకులను వెదుకుతున్నామనే పేరుతో ప్రజలపై హింసా పరంపరలు కురిపించారు.

ఈ నిరంకుశత్వాన్ని వ్యంగ్యంగా వర్ణిస్తూ శ్రీనగర విలేఖరి ఈవిధంగా వ్రాస్తున్నారు:

"ప్రజలలో ఎవరిని చంపుతున్నదీ ఎవరిని హింసిస్తున్నదీ ఎవరిని అరెస్టు చేస్తున్నదీ వివరాలు చెయ్యకపోవడంవల్ల పొరపాటేమీ లేదు. ఎందుకనంటే ప్రతి కాశ్మీర వివాసి మహారాజుకు అపరాధం చేసినవాడే; ప్రతి కాశ్మీరీ కూడా సంస్థానం చేస్తున్న రాక్షస కృత్యాలకు గురి అవుతున్నవాడే;

కాని, కాశ్మీర ప్రజలు చేసిన నేరమంతా కాశ్మీర దేశానికి స్వాతంత్ర్యాన్ని కోరడం; కాశ్మీర దేశానికి సౌఖ్యాన్ని సౌందర్యాన్ని వాంఛించడం!"

జరిమానాలు

స్వాతంత్ర్యాన్ని సౌఖ్యాన్ని కోరిన యీ కాశ్మీర సంస్థాన ప్రజలపై మహారాజా జరిమానాలు విధించారు. ఒక్క శ్రీనగరంలోనే రెండు లక్షల రూపాయల జరిమానా లు విధించి వసూలు చెయ్యడం ప్రారంభించారు.

ఎక్స్‌టర్నమెంటు స్త్రీలపై లాఠీచార్జి

జూన్ 14 వ తేదీని, కామ్రేడ్ ప్రెకాశ్ తేదీని 48 గంటలలో సంస్థానం విడిచి వెళ్ళవలసిందని అధికారులు ఆజ్ఞలు జారీచేశారు. (ప్రెకాశ్‌తేదీ ప్రఖ్యాత పంజాబ్ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ బి. పి. యల్. బేదీ భార్య. ఇంగ్లీషు యువతి. పత్రికా రచయిత) బేదీ దంపతులిద్దరూ "కాశ్మీర కేసరి" అబ్దుల్లాకు అప్తమిత్రులు. కాశ్మీర ప్రజా పోరాటానికి చాలాకాలంనుండీ సహాయం చేస్తున్నారు.

జూన్ 14 వ తేదీనాడు స్త్రీల ఊరేగింపుపై లాఠీచార్జి చేశారు. ఇదీ కాశ్మీరం పరిస్థితి.

సంస్థాన ప్రజాపోరాటాల్లో నూతన శకం

భారత సంస్థానాలన్నిటిలోకి పెద్దదైన హైదరాబాద్ సంస్థానంలో కూడా పరిస్థితులు విషమరూపానికి వస్తున్నాయి. కాశ్మీర సంస్థానంతో పోల్చి చూసినట్లయితే నైజాం సంస్థాన పరిస్థితులలో పన్నిహితమైన సంబంధం కనిపిస్తుంది. మత వైషమ్యాలకు అతీతమైన ఒక విశాల దృక్పథం సంస్థాన ప్రజా ఉద్యమంలో గోచరిస్తుంది. కాశ్మీరంలో నూటికి తొంభైమంది ప్రజలు ముస్లిములు. రాజు హిందువు. హైదరాబాదులో నూటికి 90 మంది ప్రజలు హిందువులు. నవాబు ముస్లిము కాని హైదరాబాదులోని హిందూ ప్రజలందరూ, కాశ్మీరంలోని హిందూ మహారాజుకు వ్యతిరేకంగా కాశ్మీరంలోని నూటికి 90 మందిగావున్న ముస్లిం ప్రజానీకం చేస్తున్న పోరాటాన్ని బలపర్చుతున్నారు. అదేవిధంగా నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైదరాబాదు సంస్థానంలో 100కి 90 మందిగావున్న హిందూ ప్రజానీకం చేస్తున్న పోరాటాన్ని కాశ్మీర ముస్లిం ప్రజలు బలపర్చుతున్నారు. బ్రిటిష్ ఇండియా ప్రజలతోపాటు [illegible] నైజాం కాకు మొదలయిన సంస్థాన ప్రజలు మత ప్రసక్తిలేకుండా, కాశ్మీర ప్రజా పోరాటాన్ని బలపర్చుతున్నారు. నెహ్రూ అరెస్టును తీవ్రంగా విరసిస్తూ బ్రహ్మాండమైన ప్రదర్శనలు చేశారు. నిరంకుశులైన సంస్థానాధిపతులు యే మతానికిచెందినావరే, యీనాడు ప్రజలు సహించలేరని యీ ఉదంతాలు స్పష్టపరుస్తున్నాయి. సంస్థాన ప్రజా పోరాటాలలో నూతనశకం ప్రారంభమైందని చాటి చెప్తున్నారు.

నైజాంలో నిర్బంధాలు

తమ సంస్థానంతోపాటు దేశమంతటా సంస్థాన ప్రజాఉద్యమాలు రగులుకోవడం చూసి నైజాం ప్రభుత్వం నానాటికి తీవ్ర నిర్బంధవిధానాన్ని అనుసరిస్తోంది. ఇది ముఖ్యంగా ప్రజాఉద్యమం బలపడి నైజాం సంస్థానంలో నగానికి పైగావున్న ఆంధ్ర ప్రాంతాలలో మరీ క్రూరంగా వుంది. పౌర సత్వ హక్కులు పూర్తిగా అరికట్టబడుతున్నాయి. ప్రజానాయకులైన ఆంధ్ర మహాసభ నాయకులను విశృంఖలంగా నిర్బంధిస్తూ, సంస్థానాధికారులు అమానుషమైన హింసలు పెడుతున్నారు. వారి కార్యాలయాలపై దాడిచేస్తున్నారు. వారి నాయకత్వాన నడుస్తున్న గ్రామాలలో ప్రవేశించి భీభత్సం చేస్తున్నారు.

ఈ మధ్యనే మహబూబ్‌నగరం జిల్లా ఆంధ్ర మహాసభ సమావేశానికి అనుమతి నిరాకరించబడింది. ఆంధ్రమహాసభ నాయకులను దిగ్బంధనం చేయడమూ, వారిపై తప్పుడు కేసులుపెట్టి విర్బంధించడమూ, జైళ్ళలో వారిని అమానుషంగా హింసించడమూ నానాటికి అధికమవుతోంది.

సామ్రాజ్య వాదానికి సంస్థానాధీశ్వరులు నమ్మిన బంట్లయితే, రాక్షసత్వంలో వీరిని తలదన్నుతున్నారు. నైజాంలోని దేశముఖులు జమీందార్లు మొదలైనవారు. జనగామ, గద్వాల, జాగీరుదారులు మొదలైన నైజాం అధికారం క్రిందవున్న సంస్థానాలలోని రాక్షసత్వం "ప్రజాశక్తి" పాఠకులకు విదితమే. అకునూరిలో జరిగిన పోలీసు దౌర్జన్యాలకు హృదయం కరిగి తన పోలీసు ఉద్యోగానికి రాజీనామా ఇచ్చిన శ్రీ ప్రసాద్‌పై హైదరాబాద్ రక్షణ చట్టం 20 వ నిబంధన ప్రకారం కేసు పెట్టబడింది.

సూర్యాపేట పోలీసులు తొంగలను పట్టకొనే నెపంతో అగ్గయ్యపేటనుండి ఐదుగురు ముగ్గురు వ్యాపారస్తులను అరెస్టుచేసి తీసుకువెళ్ళి వారి దగ్గరనున్న 150 రూ. లూటీ చేశారు.

(చూ. "మీజాన్" జూన్ 18)

అమ్మం రైతులు 500 మంది యిమాంవనిముట్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు యివ్వమని దరఖాస్తు యిచ్చి వస్తుండగా వారిపై పోలీసులు లాఠీచార్జి చేశారు. విషయం తెలిసికోవడానికి వెళ్ళిన ముప్పరాజు రంగారావుగారిని అరెస్టుచేశారు. పోలీసు కస్టడీలోవున్నవారిని కొట్టినట్లుకూడా తెలుస్తోంది. (చూ. "మీజాన్" జూన్ 22)

ఈ పరిస్థితుల్లో నైజాం ప్రజలు వీరోచితంగా పోరాటం సాగిస్తున్నారు. ఆంధ్ర ప్రజలందరూ సోదర నైజాం ప్రజలకు సహాయపడాలి. విశాలాంధ్ర ప్రజారాజ్య నిర్మాణానికి యిది ప్రాతిపదిక అని గ్రహించాలి.

రిట్రెంచిమెంటు, జీతాల కోత కార్మికులు అంగీకరించరు

వైజాగ్ హార్బరు సమ్మె ఇంకా సాగుతోంది

క్రిందటి నెల 16 వ తేదీని ప్రారంభమయిన విశాఖపట్టణం హార్బరు కార్మికుల సమ్మె ఇంకా కొనసాగుతూనే వుంది.

సమ్మెకు కారణాలు: హార్బరు అధికారవర్గంవారు సుమారు 6 మాసములలో 400 కార్మికులకు పనిఖండి తగ్గిస్తూ (రిట్రెంచిమెంటు) ఇంకా 400 మందిని తగ్గించవలసి వుంటుందని ప్రకటించారు. దీనితోపాటుగా మిగతా కార్మికులకు 1939 సం॥ నాటి జీతాల స్కేలు తిరిగి ప్రవేశపెడతామనీ, కరువు భత్యం తగ్గిస్తామనీ, కొన్ని సెక్షన్లలో తిరిగి 8 గంటల నుండి 12 గంటలు డ్యూటీ చేయవలసి వుంటుందనీ, కూడ ప్రకటించారు. చిటగాంగు కార్మికులకు అదనంగా ఇస్తున్న ఆహార భత్యం రు 16 లు, ఇళ్ళ అద్దె రు. 4 లు కూడ తగ్గిస్తామని నోటీసు జారీ చేశారు. కార్మికులు ఐక్యసంఘంతో యిది అన్యాయమని నిరసించినా అధికారులు చెవిని పెట్టారు. మార్చి 8 వ తేదీని డాంట్ మూలకంగా కార్మికులు సమ్మె చేయాలని తీర్మానించారు. అయినా అధికారులు కదలలేదు. చివరకు మరొక మార్గంలేక 2400 మంది కార్మికులు మే 1 వ తేదీన సమ్మె నోటీసు యిచ్చి 16 వ తేదీనుండి సమ్మె ప్రారంభించారు.

కార్మికుల కోర్కెలు

సమ్మె నోటీసులో యీ క్రింది కోర్కెలను తెలియపర్చారు.

(1) రిట్రెంచిమెంటు ఆపివేసి నోటీసు యిచ్చిన వారి నందరినీ తిరిగి [illegible] కోవాలి. (3) జీతాలూ, కరువుభత్యమూ, జీవిత పరిమాణానికి అనుగుణ్యంగా [illegible] పెంచాలిగాని తగ్గించకూడదు. (3) అన్ని సెక్షన్లలోనూ 8 గంటల డ్యూటీ [illegible] దాలి. (4) చిటగాంగు కార్మికులకు [illegible] ప్రకారంగానే జీతాలు, అలవెన్సులు [illegible]. (5) విక్టరీ బోనస్సులు మిగతావాళ్లకు ఇచ్చినట్లుగానే యివ్వాలి. (6) యిండ్లు [illegible] కార్మికులకందరికి కల్పించి, వాటి నంతయింటి అద్దె యివ్వాలి. (7) సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు యివ్వాలి (8) సముద్రంలో ఓవర్‌టైమ్‌కు వెళ్ళేవారికి [illegible] అలవెన్సు యివ్వాలి.

ఈ కోర్కెలను అంగీకరించటానికి [illegible] లేకున్న ఒక విన్యాసికి [illegible] యినదానికి అంగీకరించినా [illegible] నిరసించామని కార్మికులు తెలియచేశారు. అన్ని సెక్షన్లలోనూ 8 గంటల డ్యూటీ [illegible] చేయడం కుదరదంటే, హార్బరును అభివృద్ధి చేస్తున్న యీ రోజుల్లో 2400 మంది ఎవరి వుంటుందని కూడ కార్మికులు సూచించారు. హార్బరులో పనిలేదంటూనే 8 గం॥ నుండి 12 గం॥ల డ్యూటీని పెంచడం ఆశ్చర్యకరం! విశాఖపట్నంలో జీవితపరిమాణం యుద్ధకాలంలో కన్నా ఎన్నోరెట్లు పెరిగింది. (మార్చిలో 225 యిప్పుడు 243) ఈ పరిస్థితుల్లో జీతాలు, కరువుభత్యాల కోత అసమంజసమని వేరే చెప్పనక్కరలేదు.

అధికారుల వింత ప్రకటన

4—6—46 వ తేదీన హార్బరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగారొక ప్రకటన చేశారు. దానిలో యుద్ధసమయంలో కార్మికులు చేసిన సేవ పరిగణించారు. ప్రావిడెంటు ఫండు గ్రాట్యుయిటీలు, యేర్పరిచామనీ, దినకూలీలను పర్మనెంటు చేశామనీ, కలాసీలు జీతాలు పెంచామనీ, కుర్రవాళ్లకూ, ఆడవాళ్లకూ కూలిరేట్లు పెంచామనీ, ఉచిత రైల్వే ప్యాసులు యిచ్చామనీ, లాభకరమైన గ్రెయిన్‌షాపు పెట్టామనీ చెప్పారు. ఇవన్నీ కార్మికులు చాలాకాలం పోరాడి సాధించుకున్న హక్కులు. ప్రస్తుత కోర్కెలను గురించిమాత్రం ఒక్కముక్కగూడచెప్పలేదు. రైల్వే కార్మికుల కోర్కెలకొరకు ఆర్బిట్రేషను వేయబోతున్నారనీ, వాటితోపాటు మీ కోర్కెలకూడా పరిష్కారమవుతాయనీ సమన్వయ వాయిదావేయ జూచారు. పైగా ఒక బెదిరింపు కూడా విసిరారు. జూన్ 16 వ తేదీ లోపల పనిలోకిరాకపోతే 2400 మందికి ఉద్యోగాలు పోతాయన్నారు.

పోలీసుల అండ

ఈ బెదిరింపులకు లొంగక కార్మికులు ప్రశాంతంగా సమ్మె సాగిస్తున్నారు. యజమానులుమాత్రం సమ్మెను భగ్నంచేయడానికై మిలిటరీని ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల సహాయంతో చుట్టుపట్ల గ్రామాల నుండి పోటీ కూలీలను తెప్పించి పనిచేయిస్తున్నారు. చిటగాంగు కార్మికుల కిచ్చిన యిళ్ళను ఖాళీచేసి వెళ్ళిపోవాలనీ, ఆరోజుతో ఉద్యోగాలు పోతాయనీ ప్రకటించారు. పోలీసులు కార్మికులను ఎక్కడబడితే అక్కడ బెదిరిస్తూ వచ్చారు.

సమ్మె దారులను పనిలోకిపెళ్ళవలసిందని లేకుంటే అరెస్టు చేస్తామనీ భయపెట్టారు. పోటీకూలీలను లోపలికి వెళ్ళవద్దని పికెటింగు చేస్తూ కొందరిని, అరెస్టు చేశారు. [illegible] వారిని మూడు రోజులపాటు జైల్లో పెట్టారు. అలాగే మరికొందరిని అరెస్టుచేసి వారెంటు కూడా లేకుండా జైల్లో పెట్టారు. అతర్వాత కొంతమందిని వదిలేసి లచ్చన్న, వీరాస్వామి, అప్పలనరసయ్య, (కమ్యూనిస్టులు) ఎటిబర్, బంసయ్య అప్పల స్వాములను యింకా నిర్బంధంలో ఉంచారు. వీరికి బెయిలు యివ్వడానికి కూడ నిరాకరించారు.

తప్పుడు ప్రచారం: కార్మికుల జవాబు

ప్రజలను-కార్మికులను [illegible] విద్వేష కలిగించడానికి [illegible] ఆహార పదార్థాలలో ఓడలు రాలేదని [illegible] రిట్రెంచిమెంటు తప్ప మిగతావాటిల్లో [illegible] యిదీ పరిష్కారం [illegible] [illegible] దొరికి బియ్యం [illegible] సమ్మె చేశారని అధికారులు దుష్ప్రచారం చేస్తున్నారు. కాని కార్మికులు, తాము మాదిపోతున్నప్పటికీ, ఆహార పదార్థాల ఓడలు వచ్చినట్లయితే ప్రజలకు బియ్యం అందించడం కొరకు పనిచేస్తామనీ, అది ఎలుకు చెంప పెట్టుగా బహిరంగ సభల్లో సమాధానమిచ్చారు.

కార్మికులకు పట్టుదల ప్రజల సహకారం

ఉదర బాధను [illegible] ఎంతకాలం రాలేదు. యజమానుల బెదిరింపులూ పోలీసుల నిర్బంధాలు ఎంతగావున్నా కార్మికులలో ఉత్సాహం యిసుమంతైనా దిగలేదు. మామూలుగా పనిచేసే 2400 మంది కార్మికుల్లో ఒక్కరుగూడ పనిలోనికి వెళ్ళకుండా ప్రజా సహకారం రావడం [illegible] ఎక్కువవుతూంది. వివిధ సంఘాల సంస్థలు అప్పుడేరూ 500/- దాకా సమ్మె దారులకు విరాళాలు వసూలుచేసి యిచ్చారు. దిన దినం బ్రహ్మాండమైన ప్రదర్శనలు, మీటింగులు జరుగుతున్నాయి. త్రివర్ణ, అరుణ పతాకాల ఐక్య నాయకత్వం క్రింద జరుగుతున్నాయి. కాంగ్రెసు - కమ్యూనిస్టు పార్టీలు పూర్తి సహకారాన్ని యిస్తున్నాయి. 16 వ తేదీని సమ్మెకు సానుభూతిని తెలియచేస్తూ పట్టణమంతటా హర్తాళ్ జరపాలని పురప్రముఖులు నిర్ణయించారు. విజయం సాధించేవరకూ, అరెస్టు అయిన నాయకులను విడుదలచేసి రిట్రెంచిమెంటును రద్దు చేసి, మిగతా కోర్కెలు గుర్తించే వరకూ, పనిలోకి వెళ్ళమని కార్మికులు ఏకగ్రీవంగా ప్రతిజ్ఞ చేశారు.

ఈనెల 22 వ తేదీని హార్బరు కార్మికుల సమ్మె పరిష్కారానికంటూ కొన్ని సూచనలు చేశారు. [illegible] కార్మికులు వ్యతిరేకించుచున్న రిట్రెంచిమెంటు [illegible] అలాగే వుంచారు. అంటే ఆకాశాలు వచ్చి నప్పుడు పెట్టుకుంటామనే అస్పష్టమైన హామీతో సరిపెట్టారు. సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడినవారిని తిరిగి పనిలో పెట్టుకొంటామన్నారు. గ్రేడులు మొదలైన విషయాల్లో బి. యన్. ఆర్. అధికారులెవరో వచ్చి నిర్ణయం జరిపేవరకు గాని కార్మికులు కోరిన వాటికి ఏమీ జవాబు లేదు. పైగా నామమాత్రపు వ్యవధి లేదు. ఆ సోమవారం (24 వ తేదీ) ఉదయం లోగా యీ షరతులను అంగీకరించాలనే అని బెదరించారు.

కార్మికులు లొంగలేదు. తమ హక్కులు కోర్కెలు అంగీకరించబడేటంతవరకు పనిలోకి పోకూడదని నిశ్చయించారు.

విజ్ఞప్తి

హార్బరు కార్మికుల ఈ పోరాటం భారత కార్మికుల ప్రధాన హక్కులకోసం జరిపే పోరాటంలో ఒక భాగం. ఈ పోరాటాన్ని ఆంధ్రదేశంలోని కార్మిక పూరన్నీ సహాయ నాయకులూ ద్వారా [illegible]. యువజనుల సెరంగాంతాల్లో ద్రవ్య సహాయంతో సహాయపడాలి.

తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ కూలీ సంఘం కొత్త కార్యవర్గ ఎన్నికలు

రాజమండ్రి జూన్ 22

తూ॥ గో॥ జిల్లా వ్యవసాయ కూలీ సంఘ ప్రతినిధుల సమావేశం [illegible] పురం తాలూకా [illegible] పేటలో జరిగింది. శ్రీ [illegible] వెంకయ్యగారు అధ్యక్షత వహించారు. నూతన కార్యవర్గానికి [illegible] నాగభూషణంగారు అధ్యక్షులుగనూ, శ్రీ [illegible]రావుగారు కార్యదర్శిగనూ ఎన్నుకొన్నారు. వ్యవసాయ కూలీ [illegible] మెమోరాండం తయారుచేసి మంత్రివర్గం పరిశీలనకు పంపడానికి తీర్మానించారు. జిల్లా కార్యాలయాన్ని రాజమండ్రికి మార్చాలని కూడ నిశ్చయించారు.

చిలకలూరిపేట పొగాకు కార్మికుల వీరోచిత పోరాటం

చిలకలూరిపేటలోని పొగాకు కంపెనీలో 800 మంది కార్మికులు 10 వ తేదీ నుండి సమ్మెచేస్తున్నారు (1) రోజుకు 10 గంటలపని చేసే మగవారికి 14 అణాలు. స్త్రీలకు 11 అణాలు కూలి మాత్రం యిస్తున్నారు. మగవానికి రూపాయిలేక పావలా, స్త్రీలకు రూపాయి పావలా కూలి పెంచాలి.

(2) వైరేటియో ప్రకారం కాంట్రాక్టు రేటు గూడా పెరగాలి. (3) రోజుకు గం॥ 8 మాత్రమే పని చేయించాలి. (4) సీనియారిటీని గుర్తించి పనిలో చేర్చుకోవాలి. (5) తిట్టటం, కొట్టటం మానాలి. (6) పండుగ రోజు విందు జీతంతో సెలవులివ్వాలి. (7) భోజనం చేయుటకు, విశ్రాంతి తీసుకొనుటకు పరిశుభ్రమైనసదుపాయం, పాకలుండాలి. (8) పాయిఖానా దొడ్లు పరిశుభ్రమైన ఆర్డరులో వుండాలి. (9) మంచినీరు పరిశుభ్రముయినదిగా వుండాలి (10) గర్భిణీ స్త్రీలు, పసిపిల్లల తల్లులకు ప్రత్యేక సౌకర్యాలు కావాలి,

ఈ కోర్కెలకై [illegible] ఆందోళన చేస్తున్నా [illegible] పూర్తిగా నిర్లక్ష్యం [illegible] గత్యంతరం లేక కార్మికులు సమ్మె ప్రారంభించారు.

సమ్మెను భగ్నం చేయడానికై యజమానులు చేస్తున్న ప్రయత్నాలకు పోలీసులు కూడ మద్దతిస్తున్నారు. నటిస్ప్రెక్టరు పనిలోకి వెళ్ళవద్దని కార్మికులను బెదిరిస్తున్నారు. కామ్రేడ్ [illegible] లక్ష్మీనారాయణగార్లను నిష్కారణంగా అరెస్టుచేసి, తర్వాత విడుదలచేశారు.

సమ్మె సాగుతూనే ఉన్నది. కూలీలు ఎవ్వరూ పనిలోకి వెళ్ళటంలేదు. పోలీసు రక్షణ [illegible] మాత్రం కంపెనీ [illegible] సమ్మెను భగ్నం చేయాలని [illegible] ప్రయత్నం చేస్తున్నారు. [illegible] తీవ్రమైన పికెటింగు జరుగుతున్నా [illegible] దెబ్బలాటలు జరుగుతాయని [illegible] రిపోర్టులు వచ్చాయి. 22 మంది కార్మికుల్ని అరెస్టు చేశారు. సమ్మె చేస్తున్న కార్మికులు ఇతరచోట్ల పని చేస్తూ ఉంటే అక్కడి యజమానుల్ని బెదరించి వెళ్ళగొట్టారు.

[illegible] పేట మానేజరు పాపింగు చేయుటకు 40 పొగాకుబెల్ల్లల్ని అర్ధరాత్రి [illegible] [illegible] పొగాకు తీసుకురావటం [illegible] కార్మికులు [illegible] రైలుబండిలో పొగాకుబేళ్ళను [illegible] కార్మికులు [illegible] చేసేటప్పటికి రైలు [illegible] వెళ్ళిపోయారు. కార్మికుల [illegible] శ్రీ [illegible] (వేమూరు) సమ్మెదారులకు [illegible]

అరెస్టు చేసిన కార్మికులపై [illegible] కేసులు పెట్టారు. శ్రీ [illegible] రెడ్డి యం. యల్. ఏ. గారు కార్మికుల పక్షంగా వనిచేశారు అందరినీ బెయిలుమీద [illegible] పెట్టారు.

మన దేశంనుంచి కోట్లకు కోట్లు [illegible] పోతున్న కంపెనీ తెల్ల యజమానులు [illegible] కోతున్న కపీస కూలిని కూడా పెంచకుండా మొండికేశారు. కార్మికులు తమ హక్కుల్ని పాదించేవరకూ సమ్మె సాగించాలని పట్టుదలగా ఉన్నారు.

కారల్ మార్క్స్ ప్రబోధం

"ప్రజల సాంఘిక జీవితం లోను, రాజ్యాంగ వ్యవహారాల లోను స్త్రీ పురుషునితో బాటు శాశ్వతమైన ఉచితస్థానం అలంక రించనిదే, నిజమైన ప్రజాతంత్ర పరిపాలన సాధ్యంకాదు. సోష లిస్టు పరిపాలన అసలే లభిం చదు."

వంట చేసే స్త్రీ రాజ్యం ఏలుతూంది!

సోవియట్ పార్లమెంటులో నూతన సభ్యురాండ్రు

మార్చి 11వ తేదీని (1946) సోవియట్ యూనియన్ నూతన పార్లమెంటు మాస్కోలో సమావేశమయింది. మొత్తం సభ్యులలో స్త్రీలు 6 గురికి ఒకరు చొప్పున హాజరయారు. కొత్త పార్లమెంటులో నేడు 277 గురు స్త్రీలు సభ్యురాండ్రుగా ఉన్నారు.

సోవియట్ ప్రభుత్వం అధికారానికివచ్చాక స్త్రీలు ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానిక రంగాలలో ఉన్నతస్థాన మలంకరిస్తున్నారు. సోవియట్ ప్రభుత్వం స్త్రీకి పురుషునితోబాటు సమాన హక్కులిచ్చింది. ఈ హక్కుల్ని స్త్రీలు చక్కగా వినియోగించు కొంటున్నారు. రాజ్యాంగ నిర్వహణలో కూడా ఉచితస్థానం అలంకరిస్తున్నారు.

మధ్య ఆసియాలో ఉజ్బెకిస్థాన్, టర్కొమనిస్థాన్, కిర్ఘీజియా మొదలైన రిపబ్లిక్కు ... [illegible]

... ఎర్రసైన్యంలో ఒక అమరుండి ... లిథువేనియన్ కాల్బలదళంలో చేరదామని వెళ్ళింది. అక్కడి సైనికులు ఆమెను నివారించ ప్రయత్నించారు. పురుషులు తిరిగేవంతమంది ఉండగా స్త్రీలెందుకు అన్నారు. కాని, ఆమె ఉత్సాహాన్ని ఎవరూ ఆపలేక పోయారు. ఎర్రసైన్యంలో వాలంటీరుగా చేరింది.

డాన్యూట్ ఫ్యూటీ మరచిరంగి ... ఒక్కొక్కప్పుడు ఆమె బురద నేలమీద పాకి వెళ్ళవలసి వచ్చేది. గణ గణమోగించేచలిలో కందకాల మధ్య ఉండవలసి వచ్చేది. లోతైన రంధ్రాలలో నిద్రపోవలసి వచ్చేది. శత్రు సేనల అగ్నివర్షంగుండా తోసుకుపోవలసి వచ్చేది. హోరుమని వర్షం కురుస్తూంటే ఒక్కొక్కప్పుడు బురదలో దిగబడిపోయేది.

ఒకరోజున డాన్యూట్ తీవ్రంగా గాయపడింది. లిథువేనియన్లు ఒక జర్మన్ కందకాన్ని స్వాధీనపరచుకొన్నారు. కాని, శత్రు సేనల తాకిడికి ఆగలేక, వెనక్కు వెళ్ళాలని చూస్తున్నారు. ఆ సందిగ్ధావస్థలో డాన్యూట్ సైనికుల్ని ఉత్తేజపరిచింది. ముందడుగు వేయమని హెచ్చరించింది. ... [illegible]

లిథువేనియన్ వీరవనిత డాన్యూట్

[illegible]

వ్యవసాయంలో మేటి రెబెక్కా

[illegible]

పెట్రోల్ గనులలో అరితేరిన నేర్పరి గన్ని

[illegible]

అగ్నివర్షం మధ్యగా రైళ్ళ నడిపిన వీరనారి ఎలీనా

[illegible]

ఉజ్బెక్ రిపబ్లిక్

[illegible]

— "మాస్కో న్యూస్"

సోవియట్ స్త్రీ ఔన్నత్యం

- 1700 మంది స్త్రీలు నేడు సోవియట్ పార్లమెంటులోను, వివిధ రిపబ్లిక్ శాసన సభలలోను, సభ్యులుగా ఉన్నారు.
- 2½ లక్షల మంది స్త్రీలు ఇంజనీర్లు గాను, టెక్నీషియన్లు గాను పనిచేస్తున్నారు.
- సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే స్త్రీలలో 10 లక్షల మంది మెకానిక్కులు గాను, ట్రాక్టర్ డ్రైవర్లుగాను యుద్ధకాలంలో తరిఫీదు పొందారు.
- 1, 19, 789 మంది స్త్రీ సైనికులకు ప్రభుత్వం పేర్లేను బిరుదులిచ్చింది.
- ఎక్కువ మంది పిల్లలున్న తల్లులకు 200 కోట్ల రూబుల్స్ ధనం 1945 లో పంచిపెట్టబడింది.

స్వాతంత్ర్యంకోసం తీవ్ర పోరాటానికి బర్మాప్రజల సంసిద్ధత

[మా విలేఖరి]

"వరాయి ప్రభుత్వాన్ని కూలద్రోసి, స్వాతంత్ర్యాన్ని సాధించగల సమిష్టి పోరాటాన్ని సాగించడానికి బర్మా ప్రజలు సిద్ధంగా ఉన్నారు" —బర్మా ప్రజల జాతీయ సంస్థ అయిన "ఫాసిస్టు వ్యతిరేక స్వాతంత్ర్య సంఘటన" నాయకులలో ఒకరు ఇటీవల నాతో అన్న మాటలివి.

జపానువారిని దేశంలో నుంచి తరిమి కొట్టిన నాటినుండీ, తాత్కాలిక జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలని, విదేశీయుల నిర్బంధం ఏమీలేకుండా, వయోజన ఓటింగు పద్ధతిద్వారా రాజ్యాంగ నిర్మాణ సభను ఎన్నుకోవాలని, ఈ సభకు సర్వ స్వతంత్రాధికారాలు ఉండాలని బర్మా జాతీయ సంస్థ ఆందోళన చేస్తూ వచ్చింది.

ఈ ప్రజా తంత్ర వాంఛను బ్రిటిష్ ప్రభుత్వం కాలదన్నింది. సర్. పౌటున్, సర్. హ్టూన్ అంగ్ గ్యా మొదలైన తన తొత్తులను కలుపుకొని ఒక కార్యవర్గాన్ని నిర్మించింది. జపానువారికి ముఖ్య గులాములుగా ఉండిన థాకిన్ టన్‌ను కూడా ఈ కార్య నిర్వాహకవర్గంలోకి తీసుకున్నారు. యుద్ధ నేరస్థుగా ఇతన్ని అరెస్టు చేయవలసిందని జనరల్ మెకార్థర్ మొన్న ఫిబ్రవరిలో ఉత్తరువు చేశారు కూడా. ఈ కార్యనిర్వాహకవర్గంలో రక్షణ, విదేశాంగ, స్వదేశ, ఆర్థికశాఖల బ్రిటిష్‌వారి చేతుల్లోనే పెట్టారు.

కొన్ని ప్రధాన స్థానాలను తీసుకోమని బర్మా జాతీయ సంస్థను బ్రిటిష్ గవర్నర్ కోరారు. ఆ ఆహ్వానం అందుకు నిరాకరించిందని వేరే చెప్పనక్కరలేదు. యుద్ధం మొదటిరోజుల్లో బర్మా ప్రధానిగా ఉంటూ, తరువాత ఫాసిస్టు అనుకూలుడన్న నేరంమీద నిర్బంధంలో ఉంచబడిన యూసాపార్టీ అయిన మ్యోచిట్ పార్టీ ఈ సంవత్సరంలో విడిపోయి గవర్నరు కార్యనిర్వాహకవర్గంలో చేరింది.

ప్రజా ప్రతిఘటన

ఈ కార్యనిర్వాహకవర్గం ఏర్పడిన మరునాడే, దీనిని ఖండిస్తూ రంగూన్‌లో 50,000 మంది ప్రజలు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు. సర్వాధికారాలుగల తాత్కాలిక ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాలని నినదమిచ్చారు.

సామ్రాజ్యవాద నిరంకుశ విధానంలో పండిపోయిన గవర్నరు డార్మన్‌స్మిత్, ఈ ఆందోళనను లెక్కచేయలేదు. తన ఇష్టం వచ్చినవారిని 60 మందిని నామినేట్ చేసి శాసనసభ అంటూ ఒకదానిని నిర్మించారు. ఈ శాసనసభను నిర్వహించేవారు, బ్రిటిష్ పెట్టుబడిదారులకు అధికారాలు చేకూర్చేవిధంగా బర్మాను పునర్నిర్మించడానికి పూనుకున్నారు.

నిర్బంధవిధానం

స్వాతంత్ర్య ప్రియులైన బర్మా ప్రజలు ఈ కార్యక్రమానికి అడ్డుతగిలారు. ఇక వరాయి సామ్రాజ్యవాద ప్రభుత్వం, కోరలు మరి ప్రజాశక్తుల పై విరుచుకుపడింది. అరకాన్ ప్రజల ప్రియతమ నాయకుడైన యుపిన్‌దాను శిక్ష విధించింది. బర్మా దేశమంతటా విపరీతంగా అరెస్టులు సాగించారు. జపాను పాలనక్రింద, మిత్రరాజ్య అనుకూలురను చంపారని వీరిపై తప్పుడు కేసులు పెట్టారు.

అదే సమయంలో బర్మా జాతీయ సంస్థపై ప్రజలలో విముఖత కలిగించాలనే ఉద్దేశంతో నీచాతినీచమైన తప్పుడు ప్రచారం గావించారు.

ఒకవైపు ఈ నిర్బంధవిధానం, మరోవైపు ప్రభుత్వపు అసమర్థత ఫలితంగా ఆర్థిక సంక్షోభం తీవ్రమయేసరికి ఈ రెంటిని ఎదుర్కోడానికి బర్మా జాతీయసంస్థ 'ప్రజారక్షణ' దళాలను నిర్మించ నారంభించింది. దొంగమార్కెట్టును, విలన వ్యాపారస్థులను అరికట్టడమూ, ప్రభుత్వ నిర్బంధానికి గురయిన ప్రజలను కాపాడుతూ జాతీయోద్యమాన్ని ముందుకు తీసుకుపోవడం వీటి ఆశయం.

... [illegible]

పోరాటానికి సిద్ధం

[illegible]

బర్మాలో వయోజన ఓటింగుహక్కు

కామన్సులో చర్చ

[illegible]

కన్సర్వేటివుల వ్యతిరేకత

[illegible]

బెదిరింపులకు భయపడం

21 సంవత్సరాలు వయస్సుగల వారందరికీ ఓటు హక్కు ఇచ్చినంత మాత్రాన చాలందేదు. మాకు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలంటూ "బర్మా ప్రజా స్వాతంత్ర్య లీగు" అధ్యక్షుడు అంగ్‌సాన్, కార్యదర్శి థాన్‌టూన్ ఇలా ప్రకటించారు:

"జపాను ఫాసిజానికి వ్యతిరేకంగా మేము పోరాటం సాగించాం. నేడు బ్రిటిషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. బర్మా గవర్నరు కార్యనిర్వాహకవర్గంలో కొన్ని స్థానాలకు అర్రు చేసే మా ప్రధాన కోర్కెలను వదులుకోము. వెంటనే సర్వాధికారాలు కలిగిన తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచాలి. 18 సంవత్సరాలు దాటిన వయోజనులు అందరూ ఎన్నుకొనిన రాజ్యాంగ నిర్మాణసభను ఏర్పరచాలి. కాని లేబరు ప్రభుత్వంలో బర్మా, ఇండియాలకు మంత్రిగా ఉన్న పెంథిక్‌లారెన్స్, మా కోర్కెలను నిరాకరిస్తున్నారు. మాపై నిర్బంధ విధానాన్ని తీవ్రతరం చేయడానికి తయారవుతున్నారు. ఈ బలప్రయోగానికి మేము భయపడి వెనుకంజవేయం." అని ప్రకటించారు.

బర్మాలో వివిధ రాజకీయ వర్గాలు

బర్మా జాతీయసంస్థ అయిన "ఫాసిస్టు వ్యతిరేక ప్రజా సంఘటన"కు అధ్యక్షుడు జనరల్ అంగ్‌సాన్. "బర్మా రక్షణ సేన"కు నాయకుడుగా ఉండి, జాతీయ సంస్థ క్రింద, ... 1945 లో జపానువారిపై తిరుగుబాటు జరిపారు.

[illegible]

ఫిలిప్పైన్స్ అధ్యక్షుని బండారం

ఒకనాడు జపాను ఏజంటు – ఈనాడు అమెరికా బంటు

* ఫిలిప్పైన్సులో మొత్తం 7 వేల దీవులు
* వైశాల్యం 4 వేల చ. మైళ్ళు
* జనసంఖ్య 1 కోటి 60 లక్షలు
* మొత్తం 43 భాషలున్నాయి
* 83 రకాల మాట్లాడుతారు
* 1898 లో స్పెయిన్ నుండి అమెరికా లాక్కుంది
* 1934 లో స్వాతంత్ర్యం ఇస్తామని వాగ్దానం చేశారు.

జూలై నాల్గవ తేదీన ఫిలిప్పైన్సు స్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యంగా ప్రకటించబడుతుంది. ఫిలిప్పైన్సు రాజధాని నగరం, మనీలాలో, ఆరోజునే ప్రజాస్వామిక ప్రథమ అధ్యక్షుని పట్టాభిషేక మహోత్సవం జరుగుతుంది.

రోక్సాస్‌ను బలపరిచేదెవరు?

రోక్సాస్‌కు విజయం ఎలా లభించింది?

అనాడు జపాను ఏజెంటు! ఈనాడు అమెరికా ఏజెంటు!!

ఫాసిస్టు ఫ్రాంకోను త్వరలో తొలగించుటకు సోవియటు కృషి

ఫ్రెంచి మంత్రివర్గ నిర్మాణము

కమ్యూనిస్టుపార్టీ వైఖరి

ఇటీవల ఎన్నుకోబడిన ఫ్రెంచి ప్రజా పరిషత్తులో మొదటిస్థానం కాథలిక్కు పార్టీది రెండవ స్థానం కమ్యూనిస్టు పార్టీది మూడవ స్థానం సోషలిస్టు పార్టీది.

మంత్రివర్గం

ట్రీస్టీ, ఇటలీ వలసదేశాల సమస్యపై ప్రతిష్టంభన

విదేశాంగ మంత్రుల సభలో

బైరన్సు శాంతి విచ్ఛిన్న ధోరణి

పారిస్‌లో జూన్ 15 వ తేదీనుండి తిరిగి విదేశాంగ మంత్రులసభ ప్రారంభమయింది. అనేక చిన్న చిన్న సమస్యలపై అంగీకారం కుదిరినా, ఇటలీ సంధిపత్రంలో ముఖ్య అంశమయిన ట్రీస్టీ విషయంలో ఒడంబడిక కుదరలేదు.

ట్రీస్టీసమస్య

మాలటోవ్ క్రొత్త ప్రతిపాదనలు

ట్రీస్టీని యుగోస్లావియాకే అప్పగించాలి

జకోస్లోవేకియా విజ్ఞప్తి

ఇటలీ వలసదేశాల సమస్య

ఇటలీ రాజుల కీలుబొమ్మయిన పైశాసనసభ రద్దు

బైరన్సు శాంతి విచ్ఛిన్న ధోరణి



దేశాన్ని పీనుగులపెంటచెయ్యడానికి ప్లాను

సంస్థానాధీశులూ సైన్యమూ చేస్తున్న పాతాళహోమం

భారత వర్ష సైన్యాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ సర్ క్లాడ్ ఆక్‌నెలెక్ యీమధ్య "హిందుస్తాన్ టైమ్సు" (బిర్లా పత్రిక) విలేఖరితో కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు. "సుప్రసిద్ధుడైన బ్రిటిష్ సైనికుడు" అని అతన్ని ప్రశంసిస్తూ "హిందూస్తాన్ టైమ్సు" ఈ ప్రసంగాన్ని ప్రకటించింది.

శాంతమూ, సహృద్భావమూ

సర్వసైన్యాధ్యక్షుడు భారత ప్రజల్లో నూటికి 95 మంది శాంతియుతమైన పరిష్కారాన్నే కోరుతున్నారన్నారు. భారత సమస్యను పరిష్కరించేటప్పుడు "శాంతమూ, సుహృద్భావమూ" కావాలన్నారు.

సర్వసైన్యాధ్యక్షుడు చెప్పిన పై మాటల్లో పొరపాటేమీలేదు. అందరూ ఆమోదించవలసిందే. "శాంతియుతమూ సుహృద్భావమూ కావాలి." కాని ఈయన ఆధిపత్యంక్రింద ఎటువంటి చేతలు జరుగుతున్నాయో చూడండి.

● బొంబాయిలో వచ్చే "తిరుగుబాటు"ను అణచివెయ్యడానికి ప్రత్యేకంగా ఒక కొత్త మిలిటరీప్లాను తయారుచెయ్యబడింది. దీని ననుసరించి సైనికాలు, నౌకాలు, వైమానికదళాలు పరస్పరం సహకరించుకుంటాయి ("తిరుగుబాటు"ను అణచివెయ్యడానికి!!!)

● ఈ కొత్త మిలిటరీ ప్లానును పరీక్షించడానికి బొంబాయిలో మే 28 న యీ మూడుదళాలు కవాతుచేశాయి.

● రమ్మని పిలిచిన తక్షణమే వచ్చి బొంబాయి ఎలెక్ట్రిక్ పవర్ స్టేషన్ నడపడంకోసం (సమ్మెలను భగ్నంచేయడానికి) బ్రిటిష్ సోల్జర్లను యీ మధ్యనే తర్ఫీదుచేశారు.

● శాంతికాలంలో యెంతమాత్రం అవసరం కానంత అధికంగా మానెకొలి సైనికాధికారులు నిలవచేస్తున్నారు.

● కలకత్తాలోని దాల్మియా అల్లెన్‌బరీ మోటార్‌వర్క్సులో మిలిటరీ ఉపయోగానికి ఒక ప్రత్యేకమైన వాన్ తయారుచేస్తున్నారు. ఈ వాన్‌లో చుట్టూ కన్నాలుం[illegible]. వాటిద్వారా రైఫిల్సు [illegible] పెట్టి కాల్చడానికి.

● కలకత్తాలో మేనెల మొదటి వారంలో చాలఎక్కువగా మందుగుండు సామగ్రి కొన్నారు.

"చేపల కోసం"

ఈమధ్యనే నవనగరమహారాజా 20 డకోటా రవాణావిమానాలు కొన్నారు. వాటిని నడపడానికి ఒకొక్క దానికి ఒకొక్క తెల్లవైమానికుని నియమించారు. వెనకటికి ఒకబుద్ధిమంతుడు తాటిచెట్టుఎందుకెక్కావురా అంటే దూడకు గడ్డి కోసుకోవడానికని సమాధానంచెప్పాడట. అలాగనే యీ యుద్ధవిమానాలు ఎందుకయ్యా అని అడిగితే. చేపలరవాణా చెయ్యడానికని సమాధానం చెప్పుతున్నారు.

నైజాంకూడా

ఇదేవిధంగా యుద్ధానుభవంగల రెండు వైమానికదళాల్ని హైద్రాబాదు సంస్థానం పోషిస్తూవుంది. ఇవికూడా "చేపలకోసమే" కాబోలు!

ఇంతేకాదు. హైద్రాబాదు సంస్థాన [illegible] తర్ఫీదుపొందిన యుద్ధానుభవంగల [illegible]మంది సైనికులున్నారు. ఈ సైన్యాన్ని తగ్గించమని యీమధ్యనే నైజాం ప్రభుత్వం ప్రకటించింది. ఈ సైన్యంకూడా "చేపలకోసమే" కాబోలు! ఇదేవిధంగా నైజాంప్రభుత్వం కట్టుదిట్టమైన రెండుఆయుధాల ఫ్యాక్టరీలు నడుపుతూవుంది. "చేపలకోసం"!

ప్రభువుల ఆజ్ఞానుసారం

తమ ప్రభువులైన బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఆజ్ఞానుసారంగానే, స్వదేశ సంస్థానాధీశ్వరులు యీ యుద్ధ ప్రయత్నాలు చేస్తున్నారు. సంస్థానప్రజాఉద్యమం అణచివెయ్యాలి. సంస్థానాధీశ్వరులూ వారి ప్రభువులైన బ్రిటిష్ సామ్రాజ్యవాదులూ భారతదేశాన్ని ఆచంద్రతారార్కంగా ఏలుబడిలో వుంచుకోవాలి. యిది దీనిఅంతరార్థం! చేపలకోసం కాదు.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press Moghalrajapuram Bezwada
Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE